


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

శుక్రవారం 30 జనవరి 2026

పేజీలు - 08


భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వారం ద్వారా

# దర్శనం



**మహిళలు విష్ణు పారాయణం నిర్వహించారు**


**ఆలయ ప్రధాన సేవకులు శ్రీ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** భీష్మ ఏకాదశి సందర్భంగా గురు వారం మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వార మోక్ష నారాయణి దర్శించుకున్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామా పురం మహా పుణ్యక్షేత్రంలో గురు వారం ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇచ్చారు. ఈ ప్రపంచం లోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికం దర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తులకు ప్రతిరోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తుంటారు అన్ని ఆలయాలలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత శ్రీ మహా విష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్ష మార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత .గత 15 సంవత్సరాలుగా ఆలయ పునః ప్రతిష్ట అనంతరం ప్రతినిత్యం హరిహర దేవత మూర్తులైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామికి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కీ ఒకే వేదికపైన కళ్యాణ్ నిర్వహిస్తుంటారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయంలో అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక అలంకరణ భక్తులుకు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం మాడవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామ స్మరణతో ఆలయం మారుమోగింది. వేంపల్లి ఆర్యవైశ్య మహిళలు విష్ణు పారాయణం నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్తర ద్వార దర్శనం ద్వారా సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది.

వైభవంగా ఒంటిమిట్ట రామయ్య

# గ్రామోత్సవం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం ఒంటిమిట్ట కోదండ రామస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలోని మూల విరాట్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తుల కు పట్టు వస్త్రాలు. బంగారు ఆభరణాలు తొడిగి తులసి గజ మాలలతో సుందరంగా అలంకరించి వైభవంగా గ్రామోత్సవం ఇందులో అడుగడుగునా భక్తులు స్వామివారికి కయా కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ అర్చకులు. శ్రావణ్ కుమార్. రాఘవచార్యులు. పవన్ కుమార్ టిటిడి విజిలెన్స్ సిబ్బంది ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

మెరిసిన మట్టిలో

# మాణిక్యం



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని శివరాంపల్లికి చెందిన రైతు నరసింహుడు జానకమ్మల కుమారుడు ధనంజయ నాయుడు మదనపల్లి బీటీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తర్వాత డిఎడ్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ 2 లో ఎలాగైనా ఉద్యోగం సాధించాలని ఇంటి వద్ద ఉంటూ తల్లిదండ్రికి చేదోడు వాదోడుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ ఇంటి వద్ద చదువుకుంటూ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా తండ్రి నరసింహులు మాట్లాడుతూ తన కొడుకు కోసం ఉన్న భూమిని సైతం అమ్మి చదివించానని గ్రూప్ 2 లో తన కుమారుడు ధనంజయ నాయుడు ఉత్తమ ప్రతిభ చూపి ఏఎస్ఓ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం సాధించాడని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన ధనంజయ నాయుడుకు గ్రామస్తులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే

# కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్**

**నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్..జెడి విచారణ**

**కలసపాడు,మేజర్‌న్యూస్:** కలసపాడు పట్టణంలోని అన్ని ఎరువుల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇటీవల నేటి దిన పత్రిక సూర్యపత్రికలో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని వార్త ప్రచురించడం జరిగింది. సూర్య కథనానికి స్పందిస్తూ.. మిగతా 2పేజీలో





బాలుగారిపల్లిలో సీతారాముల

# కళ్యాణోత్సవం వైభవం

**రోడ్డు సమస్యపై హామీ - అధికారులకు ఆదేశాలు**

**గ్రామ ప్రజల ఆహ్వానంతో ప్రథమ వార్షికోత్సవంలో - పుత్తా**

**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బాలుగారిపల్లి గ్రామంలో రాముల వారి గుడి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బాలుగారి పల్లిలో పర్యటించిన పుత్తా నరసింహారెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు, వాయిద్యాల నాదాలు, టపాసుల మోత తో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది ..మిగతా 2పేజీలో

# గ్రూప్2కు ఎంపికైన బి.కొత్తపల్లి వాసి హృషికేశవ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన గ్రూప్2 ఫలితాలలో మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలం బి.కొత్తపల్లె కు చెందిన ముత్తూరు శివరామిరెడ్డి కుమారుడు హృషికేశవ రెడ్డి ఎంపికయ్యాడు. హృషికేశవ రెడ్డి గ్రూప్ 2లో ఉత్తీర్ణత సాధించి ాూూ(అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్),(జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్)లో ఉద్యోగం సాధించారు. హృషికేశవ రెడ్డి 2019 నుండి 2023 వరకు పంచాయతీ సెక్రటరీగా ఖాజీపేట మండలం కూనవా రిపల్లిలో పనిచేశారు.2023 నుండి బ్రహ్మంగారి మఠం మండలంలోని తహసీ ల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయాకులుగా ఉద్యోగం చేస్తూ గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. హృషికేశవ రెడ్డి కుటుంబ నేపథ్యం వృత్తి రీత్యా వ్యవసాయ కుటుంబం. హృషికేశవ రెడ్డి అన్న ముత్తురు రాఘవేంద్ర రెడ్డి పంచా యతీ రాజ్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తు న్నాడు. ఇద్దరు కుమారులు ప్రభుత్వ ఉద్యోగాలు, అది కూడా మంచి పొజిషన్లలో సాధించడం వలన కుటుంబీకులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# క్యాట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య విద్యార్థులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల స్థానిక ఆర్‌టిఓ ఆఫీస్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్ -2025 పోటీ పరీక్ష ఫలితాలలో లెవెల్ -2 ఎంపికైన 84 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారాని ప్రిన్సిపాల్ ఎస్. ఓబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం రమణయ్య మాట్లాడుతూ స్థానిక పులివెందుల శ్రీ చైతన్య పాఠశాల నుంచి నాలెడ్జ్ అసెస్మెంట్ -25కు హాజరైన విద్యార్థులలో 84మంది లెవెల్ -2కు ఎంపికై ప్రతిభ కనబరిచారాని తెలిపారు.వీరిలో 11 మంది విద్యార్థులు నగదు బహుమతి సాధించారు, 73 మంది విద్యార్థులు మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించారు అని ఏ.జి.యం రమణయ్య తెలిపారు. రమణయ్య మాట్లాడుతూ ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాదించాలని చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంశించారు. ఇంకా రమణయ్య మాట్లాడుతూ ఈ ఫలితాలకు శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో -సి -బ్యాచ్ వంటి పటిష్టమైన ప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్ అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు కారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ ఓబయ్య మాట్లాడుతూ ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో -ఆర్డినేటర్ మురళీధర్, డీన్ వరదరాజులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైయస్ అవినాష్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించిన వైఎస్ఆర్సిపి నాయకులు అర్జున్ రెడ్డి, మారుతి రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, గురువారం పులివెందుల లోని తన నివాసంలో ప్రజాధర్బర్ నిర్వహించారు. నిత్యం ఎంతోమంది అభిమానులను ఆత్మీయంగా, కలుస్తారు. ఇందులో భాగంగా వైయస్ అవినాష్ రెడ్డి, వీరాభిమాని వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ఎద్దుల అర్జున్ రెడ్డి, ఎద్దుల మారుతి రెడ్డి, ఆధ్వర్యంలో అవినాష్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం శ్రమిస్తున్న నిజమైన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాష సంఘం మాజీ అధ్యక్షుడు ఓతురు రసూల్ రామిరెడ్డిపల్లి రవి రెడ్డి, ముని రెడ్డి చెన్నారెడ్డి, రాము పాల్గొన్నారు.

# బాలుగారిపల్లిలో సీతారాముల కళ్యాణోత్సవం వైభవం

(మొదటి పేజీ తరువాయి)



గ్రామ ప్రవేశం నుండి రాముల వారి గుడి వరకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రజలు స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పుత్తా నరసింహారెడ్డి, రాముల వారి మహత్యాన్ని, సీతారాములవారి ఆదర్శాలను పూజారులు వివరించారు, ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా, ఐక్యతతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు, దేవాలయాలు గ్రామ సంస్కృతికి, సంప్రదాయాలకు కేంద్రబిందువులని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతకు మంచి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు, ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ ప్రజలు పుత్తా నరసింహారెడ్డి వద్దకు వచ్చి తమ గ్రామ సమస్యలను వివరించారు, వాటిని శ్రద్ధగా విన్న ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు, ప్రజా సమస్యలపై స్పందించిన తీరుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా ఏకగ్రీవంగా తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, తారరోడ్డు అవసరం ఉందని కోరగా, పుత్తా నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించారు, తొందరలోనే బాలుగారి పల్లి గ్రామానికి తారరోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు, అభివృద్ధే లక్ష్యంగా టిడిపి పని చేస్తుందని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరి ఎస్ఐ శివ నాగిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాగా నాగేశ్వరరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి, వీరారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాలు, ప్రతాపరెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా వ్యవసాయ అధికారి ఎరువుల షాపులపై విచారణ చేపట్టారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయాలు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రైతుకు ఇచ్చిన ప్రతి ఎరువులకు సంబంధించి బిల్లులు తప్పనిసరి ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయనతోపాటు ఏడిఏ మురళీధర్, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ ఆర్ బి కే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీఐ శ్రీరామ్ బదిలీని ఆపాలి

## బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి




కడప టౌన్, మేజర్ న్యూస్: నగరం కాగితల పెంట లోని బేడా బుడగ జంగం కార్యాల యం నందు విలేకర్ల సమా వేశంలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పనిచేస్తున్న సీఐ కె శ్రీరామ్‌ను బదిలీ చేయడం బాధాకం మన్నారు. ప్రొద్దుటూరుకి ఇంచార్జి తీసుకున్న 40 రోజులకే ట్రాన్స్ఫర్ చేయడం.. ట్రాన్స్ఫర్ వెనుక అక్కడ అధికార పార్టీకి సంబంధించిన నాయకులు కూటమి ప్రభుత్వం హస్తము ఉండడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆయన పరిధిలో ఉండే రౌడీ మూకలను అసాంఘిక కార్యక్రమాలు చేసే వాళ్ళని టైం టు టైం డ్యూటీ చేస్తూ సిన్సియర్గా ఉన్న అతన్ని బదిలీ చేయడం చాలా దురదృష్టకరం 40 రోజుల్లోనే చాలా మంచి ఆఫీసర్ వచ్చినారని సంతోషపడుతున్న సమయంలోనే వెంటనే ఒక అధికార పార్టీకి సంబంధించిన వాళ్ళ మాట వినడే వినలేదని కారణంతోను ట్రాన్స్ఫర్ చేపించడం ఇది మంచి పని కాదన్నారు. కచ్చితంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి,ఇంచార్జి మినిస్టర్ వెంటనే సీఐ శ్రీరామ్ బదిలీలని ఆపాలని కోరారు.ఈ కార్యక్రమములో కె.లక్షమయ్య,సి వెంకటేష్,ఆంజనేయులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ ఆధునీకరణ, పారిశుధ్య సమస్యలపై గళమెత్తిన మున్సిపల్ కౌన్సిల్






ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో పైప్‌లైన్ ఆధునీకరణ, పారిశుధ్య సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గళమెత్తారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు లరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత అజెండా లోని మొదటి అంశం డిసెంబర్ నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలపై చర్చించారు. అనం తరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రొద్దుటూరు మున్సి పాలిటీ వార్షిక ఆదాయ వ్యయాలు తెలపాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి సెలవులో వున్న కారణంగా అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ గౌడ్ వార్షిక ఆదాయం, ఖర్చులు దాదాపు రూ.40 కోట్ల వరకు వుంటాయని తెలపారు. ఈ విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటికి రావాల్సిన పన్ను బకాయిలను వెంటనే వసూలు చేయాలని, తద్వారా మున్సిపాలిటీలో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయ వచ్చని తెలిపారు. కాగా 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ఇస్లాంపురం వీధి పరిధిలో పైప్‌లైన్ పాడై, మురుగు నీరు వస్తోందని, దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు తెలిపితే వారు మరమ్మత్తులతో సరి పెట్టారని, కానీ శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పైప్లైన్ ఆధునీకరణ పనులు చేపడితే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ పనులు రద్దయ్యా యని, పైప్‌లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని తెలిపారు. తాను ఈ సమస్యను తెలిపినా అజెండాలో చేర్చలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన పైప్లైన్ ఆధునీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి మాట్లాడుతూ ఈ పైప్‌లైన్ మరమ్మత్తుల పనుల విషయంలో అధికారులు అలసత్వం వీడాలని ఆదేశించారు. ఎంఈ మాట్లాడుతూ ఈ పైప్లైన్ దాదాపు 50 సంవత్సరాల క్రితంది కావటంతో సమస్య ఏర్పడుతోందని, కాగా ప్రస్తుతం మురుగునీరు కలిసే పలు కనెక్షన్లను గుర్తించి తొలగించామని తెలిపారు. వారం రోజుల లోపు తాత్కాలిక పరిష్కారాన్ని ఏర్పాటు చేస్తామని, అవసరమైతే ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల పట్ల మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వుందని పలువురు కౌన్సిలర్లు తెలపగా, ఎమ్మెల్యే కూడా అధికారులు ప్రతి ఒక్క అభివృద్ధి పనిని పర్యవేక్షించి, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ వార్డులలో పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా రోడ్లపై చెత్తను వదిలేస్తున్నారని తెలిపారు. పూడికతీత పనులు కూడా సమర్థవంతంగా నిర్వహించక పోవడం వలన దోమల బెడద ఏర్పడుతోందని వివరించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చెప్పిన ఏ సమస్య కూడా అధికారులు పరిష్కరించక పోవడంతో ప్రతి కౌన్సిల్ సమావేశంలో తెలపాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తెలిపే సమస్య తర్వాత వచ్చే కౌన్సిల్ సమావేశానికి పరిష్కరించి తీరాలని ఆదేశించారు. కౌన్సిలర్ కమాల్ బాష మాట్లాడుతూ తాము తెలిపే పనులను అజెండాలో చేర్చటం లేదని తెలిపారు. కాగా అజెండాలో పేర్కొన్న 25 అంశాలలో 2 అంశాలు రద్దు చేయగా, 4 అంశాలను టిడిపి కౌన్సిలర్లు డీసెంట్ తెలపగా, మిగిలినవి ఆమోదం పొందాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
శుక్రవారం 30 జనవరి 2026

# వెలుగు సంస్థలో మార్పూరి హేమంత్ కృష్ణ జన్మదిన వేడుకలు

**- ప్రత్యేక ప్రతిభావంతులు,వృద్ధులకు అన్నవితరణ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో గురువారం శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పూరి శశిధర్ రావు కుమారుడు హేమంత్ కృష్ణ పుట్టిన రోజు వేడుకలు చిన్నారులు,వృద్ధుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత ఎం.శశిధర్ రావును సాదరంగా ఆహ్వానించారు.చిన్నారులువృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా హేమంత్ కృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోషక విలువలతో కూడిన భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఎం.శశిధర్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా అన్ని శుభకార్యాలు ఇలా వెలుగు సంస్థలో చిన్నారులు,వృద్ధుల నడుమ జరుపుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.ఇంతటి మహాసేవను చేస్తున్న ఉదయ్ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మి దంపతులు ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు.ఆ భగవంతుడు వారికి మరింత సేవచేసే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వెలుగు చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న ఆర్టీసీ బస్టాండ్

**ఏమీ పట్టనట్లు ఆర్టిసి అధికారులు**

**కనీస వసతులు లేక మహిళల అవస్థలు**



చిట్వేలి మేజర్ న్యూస్ : బస్టాండ్ లోకి వెళ్లి నిల్చోవాలన్నా ఒకవైపు దుర్గంధం మరోవైపు దోమల బెడద చీకటి పడితే వెలగని దీపాలు ఆ బస్టాండ్ తీరు వర్ణనాతీతంగా మారింది. అది ఎక్కడో కాదు తిరుపతి జిల్లా,చిట్వేలి ,నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ ఉంది కానీ ఆ బస్టాండ్ ఆలనా పాలన సంబంధిత శాఖ అధికారులకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రయాణికుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు ఒక్కసారి ఆ అధికారులు ఆ మరుగుదొడ్లలోకి వెళితే ఆ బాధ ఏంటో ప్రయాణికులు ఎందుకు మొరపెట్టుకుంటున్నారు. తెలుస్తుంది ఇప్పటికీ ఎందరో రాజంపేట ఆర్టీసీ డీఎంలుగా పదవులు చేపట్టి బదిలీలయ్యారే తప్ప చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్ లో కనీసం వసతులు కల్పించాలన్న సంగతి అందరూ మరిచారు. ఇటు మధ్యకాలంలో బాధ్యతలు తీసుకున్న ఆర్టీసీ ఎండి ఆర్టీసీ బస్టాండ్ ను చూసి పోయినట్లు సమాచారం. చుట్టూ ముళ్ళ పదాలు ప్రయాణికులు కూర్చునేందుకు నల్ల బండలు చీకటి పడితే చాలు చుట్టూ ముళ్ళ పొదల్లో నుంచి దోమల బెడద దుర్గంధం ఒకవైపు వాటి మధ్యనే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. రాజధాని అమరావతికి రాజంపేట నుండి చిట్వేలు మీదుగా వెళ్లే ప్రయాణికుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది విజయవాడకు రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయానికి ఆర్టీసీ బస్సు ఉంది ఆ బస్సు కోసం వేచి ఉండాల్సిన ప్రయాణికులు ఆ బస్టాండ్ లో కూర్చుని ఉండలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిమ్మ చీకటిలో బస్టాండ్ బూత్ బంగ్లాల దర్శనమిస్తూ ఉంటుంది అలాంటి చోట మహిళలు బస్సు కోసం వేచి చూడాలంటే అక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో ఆ అధికారులే ఆలోచించాలి ఇవి ఏమీ పట్టనట్లు ప్రయాణికుల ఇక్కట్లు మాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు అన్న మాటలు ప్రయాణికుల నోట తూటాలుల వినపడుతున్నాయి. అప్పటికి ఆ ప్రాంతంలోని ప్రజల విజ్ఞప్తి మేరకు సత్యమ్మ గుడి అనుకుని ఉన్న మురికి కాలువపై చిట్వేలి గ్రామపంచాయతీ అధికారులు మూతలు వేశారు. కాస్త దోమల బెడద తగ్గినట్టే అనుకుంటే ఆర్టీసీ బస్టాండ్ చుట్టుపక్కల చూస్తే అక్కడ ఎలా కూర్చుంటారు. ఆ అధికారులకు తెలియదా అని ప్రయాణికులు ప్రశ్నించే పరిస్థితి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజంపేట ఆర్టీసీ డిఎం ప్రజలను ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ ను మరమ్మత్తులు చేయించి త్రాగునీరు, మరుగుదొడ్లు, బస్టాండ్ లో విద్యుత్ సౌకర్యం, ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతంలోని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై అపస్ అలుపెరుగని పోరాటం

**- అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రమణారెడ్డి స్పష్టం - అపస్ రామసముద్రం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం**




రామసముద్రం,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రమణారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో అపస్ రామసముద్రం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.అంతేకాకుండా ఉపాధ్యాయులు,విద్యార్థులలో దేశభక్తి,జాతీయ భావాలు నింపి శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఎన్నికల అధికారిణిగా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రెడ్డి రాజేశ్వరి వ్యవహరించారు.ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి మధ్యంతరభృతి (ఐఆర్) 30 శాతం ప్రకటించాలని,ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి 10వ తరగతి మూల్యాంకనం విధులు నుంచి మినహాయించాలని కోరారు.అనంతరం మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రామసముద్రం మండల అధ్యక్షుడిగా జె.హరినాథ్,మండల ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటరమణ,ఆర్థిక కార్యదర్శిగా పి.అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా రవీంద్ర,మహిళా కార్యదర్శిగా టి.వాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హరినాథ్,వెంకటరమణలు మాట్లాడుతూ రామసముద్రం మండలంలో ఆపస్ సంఘాన్ని బలోపేతం చేస్తామని,మండలంలోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి మావంతు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో అపస్ నాయకులు సందీప్,కళ్యాణ్ చక్రవర్తి,సిద్ధారెడ్డి,భార్గవి,రవీంద్ర,భాస్కర్ తదితరులు హాజరయ్యారు.

# పొన్నీటిపాళ్యం టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడిగా బండి అమర



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,పొన్నీటిపాళ్యం పంచాయతీ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా బండి అమర నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా గురువారం పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిస్వార్థమైన సేవలు అందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీకి ఆయన చేసిన సేవలకు పార్టీ అధిష్టానం ప్రాధాన్యతనివ్వడం హర్షణీయమన్నారు.పంచాయతీలో బలమైన బీసీ నాయకుడిగా గుర్తింపు ఉన్న బండి అమరను ఈ పదవికి ఎంపిక చేయడం స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమికి సానుకూల అంశమన్నారు.టిడిపి బలోపేతానికి అహర్నిశలు శ్రమించే బండి అమర భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం బండి అమర మాట్లాడుతూ తనను పొన్నీటిపాళ్యం బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగిందని,కూటమి నాయకులను కలుపుకొని,బీసీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్,జిల్లా టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరియు స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# మహాత్మా గాంధీ సందేశ యాత్రకు అనూహ్య స్పందన

**- సంఘీభావం తెలిపిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : సిడబ్ల్యూసీ సభ్యులు,మాజీ మంత్రి ఎన్.రఘువీరా రెడ్డి చేపట్టిన చారిత్రాత్మక మహాత్మా గాంధీ సందేశ యాత్ర రెండో రోజుకు చేరుకుంది.ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ,గాంధేయ విలువలను చాటిచెప్పే లక్ష్యంతో సాగుతున్న ఈ పాదయాత్రకు మద్దతు పెరుగుతోంది.యాత్రలో భాగంగా రెండో రోజైన గురువారం ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామక్రిష్ణా రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొని రఘువీరా రెడ్డికి ఈ మహత్తర కార్యక్రమానికి తమ పూర్తి సంఘీభావం తెలిపారు.ఈ నెల 28న నీలకంఠాపురంలో ప్రారంభమైన ఈ యాత్ర 30వ తేదీ వరకు కొనసాగి హిందూపురం గాంధీ చౌక్ వద్ద ముగుస్తుందన్నారు.ఇది ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని,కేవలం జాతీయ జెండాతో,పార్టీలకు అతీతంగా సాగుతోందని రఘువీరా రెడ్డి పునరుద్ఘాటించారు.అనంతరం ఏపీ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న విద్వేషాలను రూపుమాపడానికి గాంధీ మార్గమే శరణ్యమని,రఘువీరా రెడ్డి చేపట్టిన ఈ సంకల్పం అభినందనీయమని కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వాతావరణం,విద్వేషాల నేపథ్యంలో గాంధీజీ ఫిలాసఫీని నేటి యువతకు,విద్యార్థులకు తెలియజేయడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని రఘువీరా తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) నుండి గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు,ఆయనపై జరుగుతున్న విష ప్రచారాన్ని నిరసిస్తూ ఈ యాత్ర సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ బాషీద్,పుంగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మురళీమోహన్ యాదవ్,సత్యసాయి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సజ్జా రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెన్న కృష్ణ,పారేసి,మంగు నాయక్,కలికిరి మండల అధ్యక్షుడు ఆదినారాయణ,చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదవ తరగతి ఇంటర్మీడియట్‌కు దరఖాస్తుల స్వీకరణ..

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని బురకాయలకోట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఐదవ తరగతి ఇంటర్మీడియట్ కు పేద విద్యార్థులు దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రిన్సిపల్ సి సుభాషిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశకిరణాలు సీటు సాధిస్తే భవిష్యత్తు బంగారు మేమవుతుంది కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ విద్యా బోధన అందిస్తామని అన్నారు. విద్యార్థులకు బోధనతో పాటు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వసతి పౌష్టికాహారంతో పాటు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుంది. దీంతో ఏటా వీటిలో ప్రవేశాలకు పోటీ పెరుగుతుంది ఈ ఏడాది(2026-2027).5 తరగతి, ఇంటర్లో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు మంగళవారం నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించు చున్నారు.ఫిబ్రవరి 19 తుది గడువుగా పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బురకాయలకోట సీఈసీ గ్రూపులో 80 సీట్లు ఐదో తరగతిలో 80 సీట్లు చొప్పున ఉన్నాయి. వంద రూపాయలు రుసుము తో https://apbragcet.apcfss.in/ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ పాస్పోర్టు, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్తో వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి.ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు 11 ఏళ్ల లోపు ఉండాలి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశం నాటికి 17 సంవత్సరాలకు మించకూడదు. ఆదాయం తల్లిదండ్రుల వార్షికోత్సవం లక్షకు మించకూడదు అని ప్రిన్సిపల్ సుభాషిని తెలిపారు.

# ప్రజాసేవలో తరించిన పుత్తా కుటుంబం

**ప్రజలకు మంచి చేయడమే - పుత్తా వారి లక్ష్యం - రైతులను మోసం చేసిన చరిత్ర వీరశివారెడ్డి**
**అక్రమాల చిట్ట విప్పుతాం - ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పదవి అనుభవించినా నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి చేయలేని మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డికి, ప్రజాసేవలో తరించిన పుత్తా కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదని కమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనువాసులు, ఉపాధ్యక్షుడు మెరీన్ ప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సొంత గ్రామాన్నే మోసం చేసిన చరిత్ర వీరశివారెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నియోజకవర్గంలో చూపించదగ్గ ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు, పదవిలో ఉన్నప్పుడు సొంత గ్రామం కోగటంలోనే రైతులను మోసం చేసిన చరిత్ర ఆయనదని, అక్కడి దేవాలయ భూములను సైతం ఆయన కుటుంబ సభ్యులు అనుభవిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు, అలాంటి వ్యక్తి నేడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు, పుత్తా కుటుంబం త్యాగం వెలకట్టలేనిది పుత్తా నరసింహారెడ్డి నాలుగు సార్లు ఓటమి పాలైనా, దాదాపు 20 ఏళ్లుగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పిల్లర్స్ ల రెడీ చేసి పార్టీని నిలబెట్టారని తెలిపారు, గెలిచినా, ఓడినా ప్రజల మధ్యే ఉంటూ రైతుల కోసం పాదయాత్రలు చేసిన ఘనత పుత్తా కుటుంబానిదని కొనియాడారు, ప్రస్తుత ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి గెలిచిన అతి తక్కువ కాలంలోనే గాలేరు-నగరి సుజల స్రవంతి ద్వారా పాపాగ్ని నదికి నీరు తెప్పించి రైతుల కష్టాలు తీర్చారని, ఇది కదా అభివృద్ధి అంటే అని పేర్కొన్నారు, ఎప్పటికీ ప్రజలతో మమేకమై కలిసిపోయే కుటుంబం పుత్తా వారిదని, నమ్ముకున్న ప్రజలకు, నమ్ముకున్న నియోజకవర్గానికి న్యాయం చేయడమే మంచి చేయడమే పుత్తా వారి లక్ష్యం అన్నారు, ప్రజా సేవకుడు యువకుడు ఎమ్మెల్యేగా గెలిస్తే ఓర్చుకోలేక గాలికి గెలిచాడని అంటున్నావ్ అది కాదు నమ్ముకున్న ప్రజలకు కార్యకర్తలకు అండగా నిలబడడమే ఆయన గెలుపుకు సాధ్యమైందని నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ పుత్తా వారి వెంటనే ఉంటారని తెలిపారు, ఆ రోజుల్లో రాజశేఖర్ రెడ్డి కి, మైసూర్ రెడ్డికి సరిపోక, అది వారిద్దరి మధ్యలో ఉన్న తగాదాలు మీ గెలుపుకు సాధ్యమైందని, కానీ మా ఎమ్మెల్యే అలా కాదు ప్రజలకు అండగా నిలబడడం ప్రజలకు సేవ చేయడమే వారి లక్ష్యంగా పెట్టుకొని ఒకరి సపోర్ట్ తో కాకుండా ప్రజలు మేము ఉన్నామని గెలిపించుకొన్నారని అదే పుత్తా వారి గొప్పతనం అన్నారు, వీరశివారెడ్డి వారి అనుచరులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు, గతంలో భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో కరెంటు తీగలు, స్తంభాల ఏర్పాటు విషయంలో సుమారు కోటి రూపాయల స్కామ్ జరిగిందని, దానికి సంబంధించిన పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు, పుత్తా కుటుంబంపై ఇంకోసారి నిరాధార ఆరోపణలు చేస్తే, నువ్వు చేసిన అక్రమాల చిట్టాను ఆధారాలతో సహా బయటపెడతామన్నారు, నిరంతరం ప్రజల కోసం కృషి చేసే ప్రజా సేవకులు పుత్తా వారి పైన అనవసరమైన మాటలు మానుకోవాలని, రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే వీర శివారెడ్డి వారి అనుచరులు పగటి కలలు కంటూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు, వ్యక్తిగత విమర్శలు వద్దు అంటు సురేష్ కుమార్ రెడ్డి నీవు శివాలపల్లె శివారెడ్డిని విమర్శించడం మాట్లాడడం సరికాదు అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జడ్పీ హై స్కూల్‌లో స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన బాపట్ల, కృష్ణా జిల్లాల కలెక్టర్లు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్‌ను గురువారం కృష్ణ జిల్లా మరియు బాపట్ల జిల్లా కలెక్టర్‌లు బాలాజీ, వినోద్ కుమార్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు స్మార్ట్ కిచెన్ నిర్వహణ విధానం, ఆహార తయారీ ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించడంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ఆధునిక పరికరాల వినియోగం, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్‌లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం ఇతర పాఠశాలలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అధికారులు స్మార్ట్ కిచెన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్, స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి విజయకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి, డిఆర్‌డిపి ఏడి ప్రసాద్, మండల తహసీల్దార్ , మండల వెలుగు ఏ పి యం తదితర అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనుల పరిశీలన




**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండలంలోని కొండపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ పనులను గురువారం కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ,బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ లు కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు.స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అవసరమైన పలు సూచనలు,సలహాలు కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి జె.విజయ్ కుమార్,తహసీల్దార్ సరస్వతీ, ఎంఈఓలు గంగిరెడ్డి, సునీత,ఇంజనీరింగ్ శాఖ అధికారులు,ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 ఎల్ఐసి సిబ్బంది దేశ వ్యాప్త సమ్మె సమ్మె పోస్టర్ విడుదల



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఎల్ఐసి సిబ్బంది ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు యూనియన్ కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి తెలిపారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా, దేశంలో విదేశీ బీమా కంపెనీల ప్రవేశానికి వ్యతిరేకంగా, మరోసారి ఎల్ఐసి షేర్ల అమ్మకానికి ఉద్దేశించిన ఎఫ్ పి వో కు వ్యతిరేకంగా, సాధారణ బీమా కంపెనీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపట్టినట్టు తెలిపారు. దీనితోపాటు ఎల్ఐసి లో నూతన రిక్రూట్మెంట్ కోసం, అందరికీ పెన్షన్ సౌకర్యం కోసం, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె జరుగుతున్నదని అన్నారు. సమ్మెను కడప డివిజన్ పరిధిలో సంపూర్ణంగా జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీకృష్ణ, శ్రీవాణి, వారిజాతమ్మ, రత్నకిషోర్, రాజు, కుమార్, సాదక్ వలి, శఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలో హామీలను అమలు చేయాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి కీ వినతి పత్రం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి రాయలసీమ జిల్లాలకు వెనుకబడిన ప్రాంతంగా ఇస్తున్న 50 కోట్ల రూపాయలు పునర్ ప్రారంభించాలని అన్నారు. అలాగే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కడప జిల్లా పార్లమెంటు సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బెంగళూరు నుండి కడపకు రైల్వే లైన్ పూర్తి చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి పై విషయాలు పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిపేలా చూడాలని వెనుకబడల ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ,ఏఐసీసీ కోఆర్డినేటర్ సత్తార్,బీఎస్పీ కడప జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి సిఎస్.ఆంజనేయులు,ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ఎంపీకి పులివెందుల క్యాంప్ కార్యాలయం నందు వినతి ఇవ్వడం జరిగినది..అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలుగా విభజించడానికి చేసిన చట్టం-2014 అదే సంవత్సరం జూన్ 2 నుండి అమల్లోకి వచ్చింది.విడిపోయిన ఆంధ్రప్రదేశ్కు రాజధాని లేదు.విశాఖపట్నం నగరంలో గల పరిశ్రమలు మినహాయిస్తే మిగిలిన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నది,అనేక జిల్లాలు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి,విభజన చట్టం ద్వారా నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చి ఉన్నారు. హామీల అమలుకు పార్లమెంటు వేదికగా చర్చ జరగాలని,విభజన చట్టం-2014 సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ,ఉత్తరాంధ్రలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి,కానీ కేవలం మూడేళ్ల పాటు ఒక్కొక్క జిల్లాకు 50 కోట్లు ఇచ్చి ఆ తరువాత ఆపేశారు మరల దాన్ని అమలు చేయాలని.అత్యంత వెనుకబడిన రాయలసీమలో గల కడప జిల్లాలో సమగ్ర భారీ ఉక్కు కర్మాగారం సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలి,బెంగళూరు నుండి కడప రైల్వే లైన్ అమరావతి వరకు పొడిగించాలి.పూర్తి కొరకు తక్షణం నిధులు మంజూరు చేయడానికి కృషి చేయాలని,అత్యంత వెనుకబడిన అనంతపురంలో ఎయిమ్స్ తరహా మెడికల్ కాలేజీని ప్రారంభించాలి.ఈ విధంగా విభజన చట్టంలో సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు విలువైన అంశాలను పొందుపరచడం జరిగింది. విభజన చట్టంలో అమలు చేయవలసిన పై అంశాలు పరిశీలిస్తే ఈ పది సంవత్సరాల కాలంలో ఐదు కోట్ల నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. కావున ఇప్పటికైనా వీటిని పూర్తి చేయడానికి ప్రతి బడ్జెట్లో రెండు లక్ష కోట్లు కేటా యించి, నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలని, ఆ విధంగా ఈ రాష్ట్రానికి న్యాయం చేస్తారని నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని చేకూర్చారని, పార్లమెంటు సభ్యులందరూ పార్టీలకతీతంగా పార్లమెంటులో మాట్లాడి సాధించాలని కోరడం జరిగింది.

## వసంతపేటకు చెందిన మోతుకూరు సురేష్ బాబుకు గ్రూప్ 2 ఉద్యోగం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వసంత పేటకు చెందిన మోతుకూరు సుబ్రహ్మణ్యం, అంజనమ్మ పెద్ద కుమారుడు మోతుకూరు సురేష్ బాబు ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చెసిన గ్రూప్2 ఫలితాల్లో విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయ్యారు. తండ్రి స్థానిక పాత మార్కెట్ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. తమ కుమారుడు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా విభాగంలో ఏఎస్ఓ గా సెలెక్ట్ అవ్వడం తో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక ప్రజలు, బంధు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆచార్య కె.సర్వోత్తమరావుకు భూతపురి స్మారక పురస్కారం



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ సాహితీవేత్త, శ్రీవేంకటేశ్వర విశ్వవి ద్యాలయం విశ్రాంత తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య కె.సర్వోత్తమరావు (తిరుపతి) 'మహాకవి' 'శతావధాని' డా౹౹ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ 24వ స్మార క సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారని డా. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. డా. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్, అల్లసాని పెద్దన సాహితీ పీఠం సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 1 ఆదివారం ఉదయం 10 గంటలకు కడపలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో జరిగే భూతపురి 89వ జయంతి మహోత్సవంలో ఈ పురస్కారం అందజేయబడుతుందన్నారు. ఆ క్రమంలో ఆచార్య కె.సర్వోత్తమరావును రూ.10,116/- నగదుతో, జ్ఞాపికతో, ప్రశంసా పత్రంతో సత్కరిస్తున్నట్లు తెలియజేశారు.

## అన్యువల్ డే ఫంక్షన్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప



చిన్న మండే, మేజర్, న్యూస్ : చిన్నమండెం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల అన్యువల్ డే ఫంక్షన్ సందర్భంగా ముఖ్య అతిథి గా పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు. ఈ సందర్భంగా మూగి రెడ్డప్ప మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని సమాజానికి, దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అంతేకాకుండా గురువులను, తోటి విద్యార్థులను, పెద్దలను గౌరవించి చదువుకున్న పాఠశాల పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యను బోధించే అధ్యాపకులు విలువతో కూడుకున్న విద్య ను పిల్లలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల తాసిల్దార్ నరసింహులు , మండల పరిషత్ ఆదికారి యం ఆదినారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారికి ఆర్థిక సహాయం అందజేత



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలం, వెంకటరెడ్డిపల్లి గ్రామశీ కు చెందిన బసిరెడ్డి రవిచంద్ర రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 36,819 రూపాయల చెక్కును బాధితుని నివాసం నందు అందజేసిన టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అందజేశారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ "ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. అవసరంలో ఉన్న అర్హులైన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక భరోసాగా నిలుస్తోంది,అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం చేరేలా ముందుంటాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## గాత్రికరెడ్డికి రూ.3 లక్షల పిఎంఎన్ఆర్ఎఫ్ నిధులు మంజూరు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బోన్ మ్యారో క్యాన్సర్ జబ్బుతో బాధపడుతున్న చిన్నారి గాత్రికరెడ్డి వైద్య ఖర్చుల కోసం రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ప్రదానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షలు మంజూరు చేయించారని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం అవెన్యూ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో చిన్నారి కుటుంబ సభ్యలకు రూ.3 లక్షల మంజూరు లెటర్ అందజేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కుల,మతాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా సహాయం చేయడానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపి మిథున్ రెడ్డి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని తెలియజేశారు. చిన్నారి గాత్రికరెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు వెలూరు సిఎంసి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల కోసం ఎంపి మిథున్ రెడ్డిని సాయం కోరగా పిఎంఎన్ఆర్ఎఫ్ కింద రూ.3 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఈ మొత్తాన్ని నేరుగా ఆసుపత్రికి బదిలీ చేస్తారని,పిఎంవో నుంచి నిధులు మంజూరు అయినట్లు వచ్చిన శాంక్షన్ లెటర్ కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులు ఎంపి మిథున్ రెడ్డి, నిస్సార్ అహమ్మదుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శీలం రమేష్,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ప్రసాద్ బాబు,రహీం,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నాగమణి,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మస్థైర్యం విజయానికి సోపానాలు

### - విద్యార్థులకు విద్యాసంస్థల అధినేతల సూచనలు - ఘనంగా శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగి అద్భుత విజయాలను అందుకోవాలని విద్యార్థులకు పలు విద్యాసంస్థల అధినేతలు సూచించారు.గురువారం శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు బైపాస్ రోడ్డులోని శ్రీ రామ తులసమ్మ కన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విద్యోదయ హైస్కూల్ కరస్పాండెంట్ పి.శ్రీనివాసులు,న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి,విఎస్ఆర్ గ్రాండ్స్ అధినేత వి.సుధాకర్ రెడ్డి,పిఎన్ఆర్ ప్రాపర్టీస్ సిఎండి కె.ప్రణీత్ రెడ్డి,విశ్వం డిగ్రీ కళాశాల డీన్ శ్రీనివాసులు రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మన్ శంకర్ రెడ్డి,విజేత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శంకర్ యాదవ్,ప్రముఖ గాయిని భూదేవి,ప్రముఖ మోటివేటివ్ స్పెషలిస్ట్ రామ్మూర్తి,శ్రీ గుడ్విల్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.ముందుగా అతిథులకు కళాశాల చైర్మన్ కే.నిర్మల్ కుమార్ రెడ్డి,సీఈఓ ఎం.రాజేశ్వర్ రెడ్డి,డీన్ ఎం.పురుషోత్తం,ప్రిన్సిపాల్ ఆర్.ధనుంజయ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ వై.నరసింహులు అపూర్వ స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఇంటర్మీడియట్ నందు విద్యార్థులు మంచి మార్కులు సాధించి గట్టి పునాది వేసుకోవాలన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఓ ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తోందని ప్రశంసించారు.అనంతరం కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తూ ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండడం గర్వంగా ఉందన్నారు.అదేవిధంగా ఇంటి వాతావరణాన్ని తలపించే వసతి గృహాలు మా ప్రత్యేకత అన్నారు.సాధారణ విద్యార్థులచే ప్రతి ఏడాది అసాధారణ ఫలితాలు సాధిస్తుండడం గర్వంగా ఉందన్నారు.తమ కళాశాల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ద్విచక్ర వాహనం కారు ఢీ వృద్ధుడికి తీవ్ర గాయాలు



కేవి పల్లి మేజర్న్యూస్ : కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎర్రయ్య (60) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యారంపల్లి కాలనీ నుంచి పీలేరు జాండ్లలకు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని పీలేరు వైపు నుంచి వస్తున్న ఏపీ 29 ఏ జెడ్ 4777 నంబరు కారు ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన ఎర్రయ్యను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. ఘటనపై సమాచారం అందుకున్న కె.వి.పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనదారులు రహదారిపై జాగ్రత్తగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

## వైయస్సార్ సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక...



పెద్దతిప్ప సముద్రం మేజర్ న్యూస్ : పెద్ద తిప్ప సముద్రం మండలంలోని రంగసముద్రం. మడుమూరు గ్రామ పంచాయతీల్లో గ్రామ కమిటీ మరియు అనుబంధ విభాగాలు గురువారం ఆ గ్రామాల్లో వైయస్సార్ సిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు. కార్యకర్తలు ఆ గ్రామాల పెద్దల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతరం రంగసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామిరెడ్డి. అదేవిధంగా మడుమూరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సి.రామకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి. మహమ్మద్. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున. జడ్పిటిసి ఉంగరాల శివన్న.పిటిఎం మండల పరిశీలకులు కోటిరెడ్డి మాధవ రెడ్డి. సర్పంచులు బొక్కసం శివ ప్రసాద్. నాగరత్నమ్మ భాస్కర్ నాయుడు.వాటర్ షెడ్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి. ఎంపీటీసీలు పద్మావతి ఆనంద్ రెడ్డి. సుబ్రమణ్యం. మరియు బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి. వైఎస్ఆర్సిపి యువ నాయకులు చరణ్. కే ఎన్ శ్రీనివాసులు. ఫుజల్. చలిమావిడి మధు. కటికపల్లి నారాయణస్వామి రెడ్డి.గిరి. పులికల్లు ఉత్తన్న. కే వెంకటరమణారెడ్డి టీ రమణప్ప. విద్యాధర్. పెద్ద శ్రీనివాసులు.జి. శ్రీరాములు. చిన్న శ్రీనివాసులు.కిట్ట. హరి. తదితరులు మరియు మల్లెల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు. అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కీచక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

### : మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు: ఈరోజు ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి టోల్గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలతో కలిసి భారీగా,ర్యాలీగా వచ్చి నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలియజేసి అంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో రోజురోజుకు మహిళలంటే ఏమాత్రం గౌరవం లేకుండా పోతుందని స్వయాన ప్రజా ప్రతినిధులే మహిళలపై అఘాయిత్యాలకు దాడులకు పాల్పడుతుంటే ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన గడుపుతున్నారని తాజాగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తనపై అఘాయిత్యానికి పాల్పడుతూ ఒకటిన్నర సంవత్సరం నుండి వేధిస్తున్నారని ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన బాధితురాలు 8 మీడియా ముందుకు వచ్చి సాక్షాదారాలతో సహా చూపిస్తూ ఉంటే ఆ ఎమ్మెల్యే పైన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే వీరి నిరంకుసపాలనకు నిదర్శనమని, స్వయాన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత ఎన్నికల ప్రచారంలో సామాన్యుడు తప్పు చేసిన పవన్ కళ్యాణ్ తప్పు చేసిన ఒకే విధంగా శిక్ష పడేలా చట్టాలు తీసుకువస్తామని మైకుల ముందు ఊగుతూ చెప్పాడని కానీ నేడు మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ముఖంచాటీయేడం ఎంతవరకు సమంజసమని, అసలు రాష్ట్ర హోం మంత్రివర్యులు ఉన్నారా, లేదా కళ్ళకు గంతలు కట్టుకొని ఉన్నార అంటూ గత పది రోజులు క్రిందట సంక్రాంతి పండుగకు నారావారిపల్లిలో బాధితురాలు వెళ్లి సీఎం చంద్రబాబు నాయదుని కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వినతి పత్రం రూపంలో వివరించినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడం బాధాకర విషయమని తక్షణమే ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని లేనియెడలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమై బాధ్యత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిడ కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్‌డ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజ రెడ్డి,మాదినేని వెంకట్ రెడ్డి,పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్,జడ్పిటిసి రత్నమ్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ నంద బాల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుబ్బరామరాజు,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, సర్పంచులు శైలజ, ఎంపీటీసీలు పుష్పలత,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ, గౌసియా, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ ఎఐ,ఎంఎల్ విభాగం వారిచే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

**- హాజరైన హెచ్‌సిఎల్ గువి సీనియర్ మేనేజర్ వి.లక్ష్మణ నారాయణన్**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు గురువారం ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థులకు కెరీర్ మార్గాలపై అవగాహన కల్పించేందుకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన హెచ్‌సిఎల్ గువి సీనియర్ మేనేజర్ వి.లక్ష్మణ నారాయణన్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నేటి ఉద్యోగ అవకాశాల్లో డిగ్రీలతోపాటు కమ్యూనికేష స్కిల్స్,ఎంతో ముఖ్యమని ఆయన వివరించారు. యాదృచ్ఛికంగా స్కిల్స్ నేర్చుకోవడం,కెరీర్ దిశపై స్పష్టత,లింక్డ్ఇన్ ప్రొఫైల్ మెరుగుదల,ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంపై దృష్టి పెట్టాలరు. ఉద్యోగాల వెనుక పరిగెత్తకండి...నైపుణ్యాలు మరియు వాటికి ఆధారాలు నిర్మించండి - అప్పుడు ఉద్యోగాలే మీ వెనుక వస్తాయన్నారు. ఇంజనీరింగ్ చదువుతున్న సి.ఎస్.ఈ,ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,నెట్వర్క్స్ విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక టూల్స్,ప్లాట్‌ఫార్మ్స్ మరియు పరిశ్రమలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై యూనివర్సిటీ నందు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు,ఉద్యోగ యోగ్యత,అలాగే ఇంటర్న్‌షిప్స్ మరియు ప్లేస్‌మెంట్స్‌కు అవసరమైన సిద్ధతను మరింత మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,కో-ఆర్డినేటర్ ఎమ్.రాజేశ్వరి,శాయిాజ్ అహమ్మద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

**వెంకట రెడ్డి పల్లిలో రూ.10 లక్షల సీసీ రోడ్ పనులు ప్రారంభించిన ముక్కా రూపానంద రెడ్డి**



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలే అజెండా..ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో వెంకట రెడ్డి పల్లిలో అభివృద్ధి పనులకు వేగం హామీలు కాదు... పనులే గుర్తింపు: సీసీ రోడ్‌తో వెంకట రెడ్డి పల్లిలో మార్పుకు నాంది పలికిన ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు మండలం వెంకట రెడ్డి పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. గ్రామ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ రహదారి నిర్మాణం ద్వారా గ్రామంలోని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించనుంది. రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ అభివృద్ధి సాధ్యమైంది. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, మాటల్లో కాదు పనుల్లోనే అభివృద్ధిని చూపించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ,"సీసీ రోడ్ నిర్మాణం పూర్తయితే వెంకట రెడ్డి పల్లి గ్రామంలో రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు, గ్రామానికి శాశ్వత పరిష్కారం లభించనుంది"అని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి , ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయత్నాలకు గ్రామస్థులు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్గీయ అతికారి వెంకటయ్య సంతాప సభకు హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం సిద్ధవటం కు చెందిన జనసేన సీనియర్ నాయకులు ఇటీవల మరణించిన ప్రముఖ పారిశ్రామికవేత్త,జనసేన సీనియర్ నాయకులు స్వర్గీయ అతికారి వెంకటయ్య సంతాప సభ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ విశ్రాంత న్యాయమూర్తి గోపాల గౌడ గారితో కలిసి హాజరై వెంకటయ్య గారికి చిత్రపటానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వెంకటయ్య గారి మృతి తీరని లోటు అని,గొప్ప మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ దుర్ఘటన నుంచి వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టిప్పర్ బోల్తా స్వల్ప గాయాలతో డ్రైవర్



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్: లక్కిరెడ్డిపల్లి మండలంలో జాతీయ రహదారి--440 పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు పనులకు అవసరమైన కంకరను తీసుకెళ్తున్న టిప్పర్ వాహనం గురువారం ఉదయం దొర్రి చెరువు సమీపంలో బోల్తా పడింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో టిప్పర్ అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో టిప్పర్‌లో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడగా, పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

# విశ్వం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల బృందం ప్రతిభ

**- ఐఐటీ తిరుపతి ఈ-సమ్మిట్ 2026 హ్యాకథాన్ రౌండ్-2కు ఎంపిక**



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల (ఆటానమస్),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన టీమ్ గ్రేట్ మేట్స్ ఐఐటీ తిరుపతిలో నిర్వహించనున్న ఈ-సమ్మిట్ 2026 హ్యాకథాన్ రౌండ్-2కు ఎంపికైంది. అత్యంత పోటీతో జరిగిన రౌండ్-1 ఇంటర్నల్ హ్యాకథాన్‌లో 35 బృందాలు పాల్గొనగా,ప్రతిభను ప్రదర్శించిన 6 బృందాలు విజేతలుగా నిలిచాయి. వాటిలో కె.ధీరజ్ (సీఎస్ఈ సంవత్సరం) నేతృత్వంలోని టీమ్ గ్రేట్ మేట్స్ వినూత్న ఆలోచనలు,బృంద సమన్వయంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా గురువారం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీన్ - ఆర్ అండ్ డి డాక్టర్ ఎం.అంజన్ కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. హ్యాకథాన్ రౌండ్-2లో సత్తాచాటి కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచాలని ఆకాంక్షించారు.

# పది ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్; లక్కిరెడ్డిపల్లె మండలంలోని చౌటపల్లి గ్రామంలో మోడల్ స్కూల్ యందు యానివర్స్ డే నిర్వహించారు. మార్చిలో జరగబోవు పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో యాన్యువల్ డే నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 2 చక్రా నాయక్ వెంకటసుబ్బయ్యలు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013లో ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభించారని అప్పటినుంచి ఇప్పటివరకు పది ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో మోడల్ స్కూల్ నిలుస్తున్నాయి అన్నారు గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు మోడల్ స్కూల్ ఒక వరం లాంటిదని ఆయన అన్నారు ఎంతోమంది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ డాక్టర్లు ఎన్నో ఉద్యోగాలు అధిరోహిస్తున్నారని ఆయన కొనియాడారు అనంతరం కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెమొంటు వినత పత్రాలు సమర్పించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు భరతమాత జెండా వందనం పాటలు సాంఘిక పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి రామపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2 న సద్గురు కాశి నాయన స్వామి 24 వ ఆరాధన మహోత్సవం



సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ శివారు శివునిపల్లె రోడ్డు ఎదురుగా వెలసియున్న శ్రీశ్రీశ్రీ సద్గురు కాశి నాయన స్వామి వారి 24 వ ఆరాధన మహోత్సవములు 25-01-2026 ఆదివారం ఊరేగింపుతో ప్రారంభమై 02-02-2026 సోమవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఫిబ్రవరి 01 వ తేది ఆదివారం ఉ.ఎ 9-00 గం?ల పైన అశ్వర్థనారాయణ స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు. అన్నదానం మహాపుణ్యకార్యం విశ్వశాంతి కోసం మరియు అందరికి ఆరోగ్యం, ఆనందమయ జీవితం కోసం, వేలాదిమందికి అన్నదానం జన్మజన్మల పుణ్యఫలం 02-02-2026 ఉ.ఎ 11-00 గం మ 3-00 గం.ఎ వరకు అన్నదాన కార్యక్రమం ఉ 11.00 గం.ఎ నుండి కోలాటం ప్రదర్శన మధ్యాహ్నం 2-00 గంలపైన వృషభరాజుములచే బండలాగుడు పోటీలు జరుగును. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి ఒక్కరూ కాశి నాయన స్వామి ఉత్సవాలలో పాల్గొని కాశినాయన స్వామి ఆశీస్సులు పొందవలెనని కమిటీ సభ్యులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి - సీఐ విశ్వనాథ్ రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఒక క్షణం జాగ్రత్త నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదానికి కారణమై ప్రాణం తీస్తుందని ఎర్రగుంట్ల అర్బన్ సీఐ విశ్వనాథరెడ్డి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ఉన్న ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ , ఎర్రగుంట్ల పోలీస్ అధికారులు,సంయుక్తంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశమని రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం లాంటివి ట్రాఫిక్ ఉల్లంఘన లేనని తెలిపారు. రోడ్డు నియమాలు మీ ప్రాణాలు మీ కుటుంబం భవిష్యత్తు కాపాడేందుకు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం ది ఇండియా సిమెంట్ లిమిటెడ్ పరిశ్రమ అధికారులు సిబ్బంది లతో కలిసి ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమంతు, సిమెంట్ పరిశ్రమ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి యేరువ పెద్దయ్య స్వామి తిరుణాల ఉత్సవాలు



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని పాత రామాపురంలోని సగిలేరు ఒడ్డున వెలసియున్న శ్రీ యేరువ పెద్దయ్య స్వామి ఆలయంలో తిరుణాల మహోత్సవం శుక్రవారం నుండి ప్రారంభంచేయున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కుమారుడు పోతులూరయ్య స్వామి ప్రియ శిష్యుడు గా గుర్తింప బడిన" యేరువా పెద్దయ్య స్వామి " జీవసమాధి అయనప్పటి నుండి నేటి వరకు ప్రతి ఏటా శ్రీ యేరువ పెద్దయ్య స్వామి వారసులు స్థానికులు, భక్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు వార్షికోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ : ఈనెల 30 వ తేదీన శుక్రవారం గణపతి పు నవగ్రహ ఆరాధన, , అదేరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుని ఆలయ పీఠాదిపతి యేరువ చిన్న పెద్దయ్య వివరించారు. అదేవిధంగా 31 వ తేదీ శనివారం తెల్లవారుజామున కలశం, ఊరేగింపు ఉంటుందని వివరించారు. శ్రీశ్రీశ్రీ ఈశ్వరమ్మ తాళపత్ర గ్రంధాలు భక్తుల సందర్శనార్థం ప్రదర్శించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ తిరునాల మహోత్సావం లో పాల్గొని విజయవంతం చేయాలని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## భారత్, ఈయు మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ తో సాకారం కానున్న మోదీ స్వప్నం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం, యూరోపియన్ యూనియన్ మధ్య మంగళవారం న్యూఢిల్లీ వేదికగా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ జరగడంపై బీజేపీ ప్రొద్దుటూరు అర్బన్ 1 అధ్యక్షులు వంకధర నరేంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. 27 దేశాల సమూహామే ఈ యురోపియన్ యూనియన్ అని ఈ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా మన దేశంలో 6.4 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు (ఎం ఓ యు) జరిగాయన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా రాబోవు మూడేళ్ల కాలంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కలిపి 12 రాష్ట్రాలలో టాక్ స్టైల్స్, ఇంజనీరింగ్ గూడ్స్, ఫార్మసిటికల్ అండ్ మెడికల్ డివైసెస్, ఎలక్ట్రానిక్స్ ప్రోడక్ట్, జేమ్స్ అండ్ జువెలరీ, కెమికల్స్, మెరైన్ ప్రోడక్ట్, లెదర్ అండ్ రబ్బర్, టీ అండ్ స్పైసెస్, ఫర్నిచర్, హ్యాండీక్రాఫ్ట్, మినరల్స్, స్పోర్ట్స్ గూడ్స్, ఆగ్రికల్చరల్ ప్రోడక్ట్ మొదలగు రంగాలలో ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టడం ద్వారా పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుందని వివరించారు. మోదీ స్వప్నం వికసిత భారత్ 2047 సిద్ధిస్తుందన్నారు.

# మదనపల్లె పట్టణంలో ముఖ్య రహదారుల్లో ఆక్రమణలు గుర్తించాలి

### - ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి - ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీలో అధికారులకు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఆక్రమణలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మదనపల్లిలో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి పోలీస్ మరియు ఇతర అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన,బస్టాండ్ల మార్పు,ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలు,ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ పరిస్థితులు,ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గాలు (మళ్లింపులు),బస్ రూట్లు,పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్‌మెంట్లు,వన్-వే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం మదనపల్లెకు మారడంతో వాహనాల మరియు పాదచారుల రాకపోకలు గణనీయంగా పెరిగాయని,ప్రభుత్వ కార్యాలయాలు,కోర్టులు,ప్రభుత్వ సంస్థలు,వాణిజ్య కేంద్రాలు కేంద్రీకృతమై ఉండటం వల్ల రోడ్డు స్థలానికి డిమాండ్ పెరిగిందని,చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా,మదనపల్లి పట్టణం రవాణా వాహనాలు,రోజువారీ ప్రయాణికుల వాహనాలు అధికంగా వస్తుంటాయని,దీనికి అనుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు రోడ్డు భద్రతా సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని తెలిపారు.పట్టణంలో ఫుట్‌పాత్‌లపై వీధి వ్యాపారాలు,నియంత్రణ లేని పార్కింగ్ ఆక్రమణలు తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు.మదనపల్లి పట్టణంలో పాఠశాలలు,కాలేజీలు దూర ప్రాంత ఉద్యోగస్తులు,వివిధ రకాల పనులపై ప్రజల ప్రయాణం కారణంగా ట్రాఫిక్ అధికంగా ఉంటుందని,ఉదయం 8:30 నుండి 10:30 వరకు చాలా ఎక్కువగాను,ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 అధికంగాను,సాయంత్రం 4:30 నుండి రాత్రి 7:30 చాలా ఎక్కువగాను,రాత్రి 7:30 నుండి రాత్రి 10:00 వరకు మద్యస్థంగాను,10:00 గంటల నుండి తక్కువగాను,భారీ ట్రక్కుల కదలికలు జరుగుతుంటాయని అధికారులు తెలిపారు.బెంగళూరు రోడ్డు నెహ్రూ స్కూల్ నుండి సొసైటీ కాలనీ ద్వారా ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు వాహనాలను మళ్లించేందుకు ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను,విద్యుత్ స్తంభాలు,తీగలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు చేపట్టే విధంగా చూడాలని మున్సిపాలిటీ,రెవిన్యూ,విద్యుత్తు,ఆర్టీసీ,పోలీస్ శాఖలకు సమన్వయం చేసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.చిత్తూరు బస్టాండును పుంగనూరు రోడ్డులోని వైజంక్షన్ వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించి వాటి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని,ఆర్టీసీ బస్టాండ్ నుండి కడప నుండి అనంతపురం వైపుకు వెళ్లే వాహనాలను రద్దీ వేళల్లో పట్టణంలోకి అనుమతించకుండా చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి రామారావు కాలనీ గొల్లపల్లి క్రాస్ మీదుగా వెళ్లే విధంగా చూడాలని,మల్లికార్జున సర్కిల్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు ఎంఎస్ఆర్ థియేటర్ రోడ్డు ద్వారా,చిత్తూరు బస్ స్టాండ్ నుండి చెంబకూర్ రోడ్డు వయా హెచ్.పి గ్యాస్ ఆఫీస్ వరకు,శ్రీమంజునాథ టెంపుల్ నుండి వయా కలెక్టరేట్ మీదుగా చిత్తూరు బస్టాండుకు వన్-వే గాను,నో పార్కింగ్ జోన్‌లుగా సిటియం రోడ్,బెంగళూరు బస్టాండ్,సొసైటీ కాలనీ మూడు ప్రదేశాలను గుర్తించడం జరిగిందని వాటిని అమలు చేసే విధంగా సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల,ఆర్ అండ్ బి అధికారులు,ఆర్టీసీ డిఎం,ట్రాఫిక్ సిఐలు పాల్గొన్నారు.

# మరక ప్రకాష్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

### వైసిపి పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామన్న ఎంపీ



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక రాచకుంటపల్లి గ్రామానికి చెందిన మరక ప్రకాష్ (24) ఈనెల 20వ తేదీన కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడటం తీవ్రంగా బాధించిందని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విషాదకర ఘటన కుటుంబాన్ని మాత్రమే కాకుండా గ్రామాన్ని కూడా కలచివేసిందన్నారు.గురువారం ఉదయం రాచకుంటపల్లి గ్రామంలో ఉన్నటువంటి మృతుడి తల్లిదండ్రులు మరకా మనోహర్,సుజాతలను ఆయన పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి దుర్ఘటనలు సమాజాన్ని కుదిపేస్తాయన్నారు.కష్టసమయంలో మృతుడి కుటుంబానికి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని,అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ..వారి బాధను పంచుకున్నారు.అనంతరం మరక ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,జడ్పీటీసీ కొకటం వెంకటబయపురెడ్డి,పీసీబీ మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి ,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణలతో పాటు వైయస్ఆర్‌సీపి నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి వాహన దారుడు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రుసుము చెల్లించాలి

### ఎస్సై తులసి నాగప్రసాద్...



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : ప్రతి వాహనదారుడు వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కలిగి ఉండాలని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి వాహనదారుడు వాట్సప్ నెంబర్ ద్వారానే రుసుము చెల్లించాలని., ఇందులో తెలిపిన 9552300009 నెంబర్ ద్వారా రుసుము చెల్లించాలని వాహనదారులను కోరారు..


**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.

1) 132 KVSS C Orampadu

High Skilled : 4 Nos Diploma in Electrical Engineering, Roster: BC-B (w),OC,OC(w) and Sc (w)

Skilled ITI ELECTRICAL 4 Nos Roster OC, BC-C, OC & SC

నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )

2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును

3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును

4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును.

5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును.

6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను.

7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా THE CIRCLE Inspector, A.P.T.S.Office of the SE/Operation/A.P.S.P.D.C.L., Kadapa,516002 A.P.,

13-02-2026 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.

ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

## రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సుమారు 120 మంది డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించడం మద్యం తాగి డ్రైవ్ చేయకపోవడం సీట్ బెల్టులు హెల్మెట్లు ధరించడం అధిక వేగంతో వెళ్లకపోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. అనంతరం ఏపీ కార్ల అడ్మినిస్ట్రేటివ్ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ వాహనాదారులు తప్పనిసరిగా అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు వాహన లోపాలు డ్రైవర్ తప్పిదాలు వాతావరణ పరిస్థితుల వల్ల సంభవించే వివిధ రకాల ప్రమాదాలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు అనంతరం ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు వాహనాలకు సంబంధించిన రికార్డులను వాహనాల లోనే పొందుపరచుకోవాలన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందువల్ల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎరువులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలి

### దువ్వూరు మండల వ్యవసాయ అధికారి హెచ్చరిక



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పి ధరలకే) ఎరువులను విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి దుకాణం ముందు ఎరువుల నిల్వలు మరియు ధరలను తెలిపే సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. వీటిని ప్రతిరోజూ అప్డేట్ చేయవలసి ఉంటుంది.రైతులకు విక్రయించే ప్రతి ఎరువు బస్తాకు ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా సహించేది లేదని తేల్చి చెప్పారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందినా తక్షణమే స్పందిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. అలాగే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున గురువుల దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## మత్తు మందు చల్లి ఆభరణాల చోరీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌటపల్లె గ్రామంలో ఓ వృద్ధురాలిపై జరిగిన దోపిడీ ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన కథనం మేరకు గ్రామంలోని రామాలయం వీధికి చెందిన సుభద్ర అనే వృద్ధురాలు ఇంటి వద్ద ఒంటరిగా వున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు మత్తు మందు చల్లి ఆమె ధరించిన బంగారు నగలతో పరారైనట్లు తెలిసింది. కాగా మత్తు మందు ప్రభావంతో అపస్మారక స్థితికి చేరుకున్న వృద్ధురాలిని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు బంధువులు తెలిపారు. ఘటనపై వృద్ధురాలి బంధువులు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బంధువులు తెలిపారు. గ్రామంలో జరిగిన ఈ ఘటనతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## కూటమి వీరబాదుడు ప్రభుత్వం

### కాంగ్రెస్ నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం వీరబాదుడు ప్రభుత్వంగా తయారైందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు, వివిధ రకాల పన్నులు పెంచమని, వీలైతే తగ్గిస్తామని టిడిపి కూటమి నేతలు ప్రగల్భాలు పలికారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, అదనపు భారం వినియోగదారులపై మోపిందన్నారు. వాహనాలపై లైఫ్ ట్యాక్స్ 10 శాతం, మద్యం బాటిల్ పై అదనంగా రూ.10 లు, ఏపి లాటరీ, ఆన్లైన్ గేమింగ్, స్థానిక సంస్థల వినోద్, వృత్తిలపై పన్నులు, వివిధ అమ్మకాలపై వ్యాట్ ఇలా అనేక రకాల పన్నులతో సామాన్యుల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందన్న సామెతను కూటమి ప్రభుత్వం జ్ఞాపకం చేస్తోందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల్లో, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రెస్ ఫ్రీ వాతావరణం నెలకొల్పేందుకు అభ్యంత్ 2కే26

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో స్ట్రెస్ ఫ్రీ(మానసిక ప్రశాంతత) వాతావరణం నెలకొల్పేందుకు అభ్యంత్ 2కే26 నిర్వహిస్తున్నట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. అభ్యంత్ కార్యక్రమం మార్చి 5 నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుందని, దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను గురువారం విడుదల చేశారు. వీటిలో విద్యార్థులు తమ ఆలోచనను ప్రదర్శనల రూపంలో పొందుపరుస్తారని వెల్లడించారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత వెలికితీసేందుకు ఇలాంటివి ఎంతగానో దోహద పడుతాయన్నారు. అలాగే కార్యక్రమ కోఆర్డినేటర్ గా ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, రమేష్ కైలాస్, జీ.రమేష్, శరవణ్, అరుణ్ రెడ్డి, పిఆర్ఓ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం




ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: వాసవి వాసవి క్లబ్, మరియు వాసవి వనిత నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం స్థానిక పాత మార్కెట్ వద్ద ఉన్న ఆర్యవైశ్య పఠణాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ అనిమల్ శెట్టి వేణుగోపాల్, రీజనల్ చైర్ పర్సన్ జోన్ చైర్మన్ బచ్చు సత్యనారాయణ, మేడ కామేశ్వరరావు, హాజరయ్యారు. వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ గా బచ్చు అశోక్ కుమార్, సెక్రటరీగా నటకల సతీష్ కుమార్, కోశాధికారిగా గూడూరు సుబ్రహ్మణ్యం ప్రమాణం చేసినారు. అదే విదంగా వనిత క్లబ్ ప్రెసిడెంట్ గా గంగిశెట్టి రమాదేవి, లేపూరు సునీత లక్ష్మి, నగరూరు సుజాత చే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వాసవీ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కావున క్లబ్ లోని సభ్యులు కీలకంగా వ్యవహరించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా జగన్నాథుని జనయాత్ర పుస్తక ఆవిష్కరణ



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి 14 నెలల పాటు అయన చేసిన ప్రజాసంకల్పయాత్ర విశేషాలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి రాసిన "జగన్నాథుని జనయాత్ర" పుస్తకాన్ని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "2026" డైరీలు కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. "ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం" వరకు దాదాపు 341 రోజులపాటు 3648 కి.మీ. సాగిన "ప్రజాసంకల్ప యాత్ర"లో అప్పటి 13 జిల్లాల లోని దాదాపు కొన్ని లక్షల మంది ప్రజానీకంతో వయో,వర్గ,వర్ణ బేధం లేకుండా సాగిన ఆనాటి జగనన్న పాదయాత్రకు సచిత్ర రూపమే ఈ "జగన్నాథుని జనయాత్ర". జగనన్న పాదయాత్ర, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడానికీ, వారి ఆకాంక్షలను తెలుసుకోవడానికి జగనన్న చేపట్టిన ఒక ప్రధాన కార్యక్రమం. ఈ పాదయాత్ర ద్వారా జగనన్న రాష్ట్రంలోని యువత, సామాన్య ప్రజలతో సంబంధాలను పెంచుకున్నారు. ఈ "జగన్నాథుని జనయాత్ర" పుస్తకం ఆ పాదయాత్రలోని ముఖ్య ఘట్టాలను, అనుభవాలను దృశ్య రూపంలో,పాదయాత్రలోని ప్రతి అంశం రోజూ వారీగా రచయిత రాచమల్లు రవిశంకర్ రెడ్డి పొందుపరచటం జరిగింది. ఇది రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి, జగనన్న పాదయాత్రకు అమూల్యమైన పుస్తక రూపం ఇచ్చిన రాచమల్లు రవిశంకర్ రెడ్డి ని కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోజోలి జలాశయం గేట్లను మార్చాలి

### సీసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కోనేటి హరినాద్, వైస్ చైర్మన్ నంద్యాల లోకేశ్వర్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాజోలి ఆనకట్ట వద్ద ఉన్న కేసీ కెనాల్ ప్రధాన కాలువ హెడ్ స్లూయిస్, స్కవర్ వెండ్ గేట్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, వీటిని తక్షణమే పునరుద్ధరించాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చేర్మెన్ కోనేటి హరినాద్, వైస్ చైర్మన్ నంద్యాల లోకేశ్వరరెడ్డి, ఇడమడక నీటి సంఘము అధ్యక్షులు శీర్ల నరసింహయ్య, అధికారులు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆనకట్ట వద్ద ఉన్న గేట్లు దశాబ్దాల కాలం నాటివి కావడంతో పూర్తిగా తుప్పు పట్టిపోయాయి. దీనివల్ల గేట్లను ఎత్తడం, దించడం సిబ్బందికి అత్యంత కష్టతరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో వీటిని ఇలాగే వదిలేస్తే, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.సకాలంలో గేట్లను మార్చకపోతే సుమారు 52,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం సాధ్యం కాదని, ఇది రైతుల పాలిట శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే కొత్త గేట్లను అమర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేసికెనాల్ డిఇ పుల్లయ్య, ఏఈ జమాలవల్లి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శుక్రవారం
30 జనవరి 2026

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ,,



పుల్లంపేట, మేజర్ న్యూస్;భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,పుల్లంపేట మండలం రామక్కవారిపల్లి గ్రామస్థురాలు ములక్కాయల పెంచల్ రెడ్డి తల్లి ములక్కాయల వెంకట నరసమ్మ కి గ్రామ పెద్దలు ఈశ్వరయ్య నాయుడు,వేణు గోపాల్ రెడ్డి చేతలు మీదుగా 2,70,400 రూపాయలు చెక్కును అందజేశారు. ఆ చెక్కులు గౌరవ పార్లమెంట్ సభ్యురాలు మరియు భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సిఫార్సుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'సీఎం రిలీఫ్ ఫండ్' నుండి ఆర్థిక సహాయం మంజూరు చేసిందన్నారు. ఈ చెక్‌లు అందజేయు కార్యక్రమంలో పుల్లంపేట మండల బిజెపి అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి , భాజపా సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు,రెడ్డయ్య ఆచారి, దాసరి నాగరాజు సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపసభలో అతికారి వెంకటయ్యకు ఘన నివాళులు



సిద్దవటం మేజర్ న్యూస్ : మండలకేంద్రమైన సిద్దవటం ఆకులవీధిలోని రాజంపేట నియోజకవర్గ సీనియర్ జనసేన నాయకులు అతికారి వెంకటయ్య నివాస గృహంలో గురువారం నిర్వహించిన సంతాపసభలో అతికారి వెంకటయ్య చిత్రపటానికి జనసేన, టీడీపీ, వైసీపీ తో పాటుగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఘన నివాళులు అర్పించారు. వచ్చిన అతిథులకు నాయకులకు కార్యకర్తలను రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, రాజంపేట అసెంబ్లీ సమన్వయకర్త అతికారి దినేష్ లు ఇద్దరు వచ్చిన వారిని పలకరించి గౌరవంగా ఆహ్వానించారు. వచ్చిన అతిథులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ స్థాయి నుంచి అవిశ్రాంతంగా అంచలంచలుగా కష్టపడి ఎదిగి నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, అతికారి వెంకటయ్య పేరుసంపాదించుకున్నారు. పేద ప్రజల కష్టాలను తాను ఉన్నానంటూ వారిలో భరోసానిచ్చే గొప్ప వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి గోపాల్ గౌడ్ రాజంపేట తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి, జనసేన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు యల్లటూరు శ్రీనివాసరాజు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్, మాజీ ఆర్టీసి చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, బండారు రాజగోపాలయ్య, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, ఎన్ఆర్ఐ కాపు సంఘం అధ్యక్షుడు జిలకర మురళి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య, టింబర్ డిపో శ్రీనివాసులు, గాలివీడు మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, సిద్ధవటం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నేత గోవర్ధన్ రెడ్డి, కస్టర్ ఇన్చార్జి రాజానాయుడు, అతికారి చిన్న వెంకటయ్య, మల్లు వెంకటసుబ్బారెడ్డి మహబూబాషా, పి గంగయ్య, విజయ్, కాడె చెంచయ్య నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తూర్ర ప్రతాప్ నాయుడు, నాగశీ నరసింహారెడ్డి, ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కూటమినేతలు పాల్గొన్నారు.

# మాతృ ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలి

### - ప్రతి గర్భిణీ స్త్రీకి అభా ఐడి లింక్ చెయ్యాలి - డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మినరసయ్య సూచనలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రతి గర్భిణీ స్త్రీకి విధిగా అభా ఐడిని లింక్ చేయాలని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మినరసయ్య ఆదేశాలు జారీ చేశారు.గురువారం డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో మాతా శిశు సంరక్షణ సేవల నాణ్యత ప్రమాణాలపై,అభా ఐడీ లింకింగ్ పై ఎఎన్ఎం,సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న మాతృ ఆరోగ్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం అత్యంత కీలకమన్నారు.ఎ.ఎన్.సి నమోదు,సమయానుకూల పరీక్షలు,హీమోగ్లోబిన్,టిటి ఇంజెక్షన్లు,ఐరన్ అండ్ ఫోలిక్ ఆసిడ్ మాత్రల పంపిణీ,హైరిస్క్ ప్రెగ్నెన్సీ గుర్తింపు,అవసరమైన రెఫరల్స్‌ను నిర్లక్ష్యం చేయకుండా చేయాలని సూచించారు.అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీకి తప్పనిసరిగా అభా ఐడి సృష్టించి,సంబంధిత ఆరోగ్య రికార్డులతో లింక్ చేయాలని ఆదేశించారు.అభ ఐడి ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి రావడంతో సేవల నాణ్యత,పారదర్శకత,నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.ఎఎన్ఎం,సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి,ప్రతి గర్భిణీ స్త్రీ సేవలను నమోదు చేయాలని,డేటా ఎంట్రీలో పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.ముఖ్యంగా గ్రామీణ,దుర్బల వర్గాలకు చెందిన గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి మునిశ్వర్,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ శ్రీధర్,టిబి సూపర్వైజర్ ప్రభాకర్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చట్టాలను నిరసిస్తూ 30న ప్రతిజ్ఞ

### - జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 30న ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన విబిజి ఆర్ఎఎం జి,విద్యుత్ చట్టాల సవరణ,లేబర్‌కోడ్లు,సీడ్ బిల్లు,మినీ అణు విద్యుత్‌ప్లాంటు బిల్లులను ఒకేసారి తీసుకువస్తోందని చెప్పారు.ప్రజలు తేరుకునే లోపే వీటిని అమలులోకి తీసుకువస్తోందన్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని జయప్రదం చేయాలని పిలునిచ్చారు.విబిజీ ఆర్ఎఎం జీతో ప్రజలకు తీవ్ర హాని జరుగుతుందని,కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు నిధులిచ్చుకునే విధంగా చట్టంలో మార్పులు చేర్పులు చేసిందని, పనిదినాల్లోనూ కోత పెట్టిందని విమర్శించారు.ఆ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పుల పాలవుతాయని, దేశంలో సామాజికన్యాయం పూర్తిగా దెబ్బతిని, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.విద్యుత్ చట్టానికి సవరణలు చేయడం ద్వారా పేదలకు అందే క్రాస్ సబ్సిడీ రద్దవుతుందని పేర్కొన్నారు.రెగ్యులేటరీ కమిషన్ హక్కులను కూడా కేంద్రం లాగేసుకుంటుందని,పేదలపై మోయలేని భారం పడుతుందని తెలిపారు.వీటితోపాటు ఆస్పత్రులు,విద్యా సంస్థలకు ఇచ్చే సబ్సిడీని ఎత్తివేస్తారని పేర్కొన్నారు.ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్‌కోడ్లు అమల్లోకి వస్తాయని చెబుతున్నారని,దీనివల్ల కార్మికులు కనీస హక్కులతోపాటు సమ్మె హక్కునూ కోల్పోతారని,ఎనిమిది గంటల పనివిధానం రద్దవుతుందని తెలిపారు.యూనియన్ల కోసం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులన్నీ నిర్వీర్యం అవుతాయని తెలిపారు.ప్రమాదకరమైన మినీ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లను విదేశీ వ్యక్తులు నేరుగా ఏర్పాటు చేసుకునేలా బిల్లు తెస్తున్నారన్నారు.ఇవి అమల్లోకి వస్తే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.సీడ్ బిల్లు వల్ల మోన్‌శాంటో,కార్గిల్ వంటి సంస్థలకు లాభాలు వస్తాయని,వ్యవసాయం దెబ్బతినిపోతుందని హెచ్చరించారు.ఇటువంటి చట్టాలను అత్యంత వేగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెస్తోందని,వీటిని సిపిఎం వ్యతిరేకిస్తున్నదని,ప్రజలను చైతన్యం చేసేందుకు పెద్దఎత్తున ప్రచారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు,నరసింహ,ఆఫ్రిది పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి --ఏఎస్పి






రాజంపేట మేజర్ న్యూస్: విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఏ ఎస్ పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే అన్నారు. బుధవారం రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమానికి ఏ ఎస్ పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అన్నమాచార్య యూనివర్సిటీలో 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని వివరించారు. విద్యార్థులు స్వయంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించడమే కాకుండా, సమాజంలో అవగాహన కల్పించే రోడ్డు భద్రతా రాయబారులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం రాజంపేట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి. వినోద్ కుమార్ ట్రాఫిక్ నియమాలు, లైసెన్సు, వాహన పత్రాల ప్రాముఖ్యత, వేగ పరిమితులు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినప్పుడు ఎదురయ్యే చట్టపరమైన చర్యలు, జరిమానాలు మరియు ప్రమాదాల తీవ్రతను వివరించి విద్యార్థులను అప్రమత్తం చేశారు. అలాగే మన్నూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ యువత రోడ్డు భద్రత పరిరక్షణలో ముందుండాలని, క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే సురక్షిత సమాజానికి పునాది అని తన ప్రేరణాత్మక ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం.వి. నారాయణ, ఎన్ఎస్ఎస్ అధికారి డా. జనార్ధన్,మానవిక, శాస్త్ర విభాగాధిపతి డా. ఒబులపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం ప్లాస్టిక్‌తో మటుమాయం

## విచ్చలవిడిగా వినియోగం, జీరోలో నిషేధం



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ కారకాలైన ప్లాస్టిక్ కవర్లు, కప్పుల విక్రయాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. నిషేధాన్ని అమలు చేయింప చేయాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల తిరిగి ప్లాస్టిక్ కవర్ల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతుంది. పానీ పూరి, పాన్ మసాలా నుండి టి వరకు పార్సిల్ కు ప్లాస్టిక్ కవర్లు దుకాణదారులు వినియోగిస్తూ కొనుగోలుదారులకు అనారోగ్యాన్ని అంటగడుతున్నారు. సాయంత్రమైతే పానీ పూరి దుకాణాలు నాలుగు గాండ్ల బండ్లపై కూడళ్లలో వ్యాపారం కొనసాగుతుంది. బండ్ల వద్ద పిల్లలు, పెద్దలు వేడి పానీ పూరిని ప్లాస్టిక్ ప్లేట్లలో ఆరగించడం చూస్తున్నాం. మరికొందరు నివాసాల వద్ద ఉన్న పిల్లలకు, పెద్దలకు పార్సిల్ కవర్లలో తీసుకుపోవడం. టీ పార్సిల్, చికెన్, మటన్ బిర్యానీ పార్సిల్ కూడా ప్లాస్టిక్ డబ్బాలోనే ప్యాకింగ్ కొనసాగుతుంది. మరికొన్ని హోటల్లో పప్పు, రసం, సాంబార్ వేడిగా పార్సిల్ కట్టడం అందరికీ తెలిసిందే. ప్లాస్టిక్ కవర్లు, పాత్రల్లో వేడి పదార్థాలు వేయడం వల్ల, వేడికి ప్లాస్టిక్ లో ఉన్న రసాయనాలు కరిగి ఆహారంలో కలుస్తాయి. ఈ ఆహారం తింటే, క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఐసిఎంఆర్ నివేదించింది. ప్లాస్టిక్ పాత్రల్లో వేడి ఆహారం తినడం వల్ల శరీరంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒకపక్క హచ్చరిస్తున్న ప్లాస్టిక్ పై నిషేధం అమలు కావడం లేదని చెప్పవచ్చు. ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం ఉంటే మరి దుకాణదారులకు ఎలా ప్లాస్టిక్ కవర్లు అందుతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**పులివెందులం, మేజర్ న్యూస్:** హైదరాబాదులోనీ వైయస్ భాస్కర్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రణీత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. పులివెందుల చెందిన ప్రణీత్ గురువారం వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసి ఆయన చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌తో పాటు నూతన డైరీని ఆవిష్కరించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఫోటోలతో నూతనంగా ఏర్పాటు చేసిన డైరీలను వైయస్ భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. 2029లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యత చేపడతారన్నారుద.

# రాయల్ కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని భాకరాపురంలో వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో గురువారం కాపు క్యాలెండర్‌ను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. నూతన సంవత్సర సంక్రాంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు గంగుల వీరాంజనేయులు గండి చైర్మన్ కావాలి కృష్ణ తేజ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్ కొట్టాల సర్పంచ్ పాలెం రంగనాథ్ కొట్టాల గ్రామం సింగంశెట్టి శ్రీనివాసులు తోటంశెట్టి హరి కొంగనపల్లి రవిశంకర్ ఆలమూరు పెద్ద వీరయ్య ఐటిఐ ఆంజనేయులు బలిజ సంఘం నాయకులు వేంపల్లి కొత్తూరు రెడ్డయ్య ఎర్ర వెంకట సుబ్బయ్య నగర్ శ్రీకాంత్ మూర్తి శ్రీనివాసులు ఆకుల చరణ్‌తో పాటు పులివెందుల కడప మైదుకూరు జమ్మలమడుగు నియోజకవర్గాలతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయిపేట వేంపల్లి ముద్దనూరు మండలాల నుండి బలిజ సంఘం, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు సమిష్టిగా పోరాడాలి

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడపలో అవగాహన సదస్సు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అరికట్టి మంచి సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎక్సైజ్ సీఐ విశ్వనాథ్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్, డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై విద్యార్థులు, యువకులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన యువత మత్తులో ఊగిపోతుండటం ఆందోళనకరమని, దీనివల్ల యువత చెడు వ్యసనాలకు లోనై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జైళ్లకు చేరుతున్నారని తెలిపారు. ఇది కుటుంబాలకే కాక సమాజానికి కూడా భారంగా మారుతోందని అన్నారు. మంచి సమాజ నిర్మాణానికి అందరం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ "డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం" అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో యువత చురుగ్గా భాగస్వాములవ్వాలని కోరారు.




ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా పోరాడిన డివైఎఫ్ఐ నాయకుడు పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగినా వెనుకడుగు వేయకుండా డ్రగ్స్ వ్యతిరేక పోరాటాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట పట్టనున్నట్లు ప్రకటించారు. యువత అందరూ ఈ ఉద్యమంలో కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే వి వి జిల్లా కార్యదర్శి శివరామ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు సునీల్, ఆదిల్, తులసీశ్వర్, నగర కార్యదర్శి విజయ్, జిల్లా కమిటీ సభ్యులు విశ్వనాథ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జాకరయ్య, నగర కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థుల పుష్పగిరి సందర్శన

**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వతరగతి విద్యార్థులు వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ, పంచనది క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్శన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని శ్రీ సాయి స్కూల్ యజమాని తవ్వా ఓబుల్ రెడ్డి కల్పించారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ మన ప్రాంతచరిత్ర, ఆలయాల విశిష్టత, కుడ్య శిల్పాల గురించి విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు వివరించాల్సిన అవసరముందన్నారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని ప్రతి కుడ్య శిల్పం గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించానని తెలిపారు. ఆ విశేషాలను తెలపటానికి తనకు దాదాపు రెండు గంటల సమయం పట్టిందని చెప్పారు. ప్రతి విద్యార్థి కుడ్య శిల్పాలలోని రామాయణ, భారత ఇతిహాసాల గురించి ఎంతో ఆసక్తిగా విన్నారని తెలిపారు. కుడ్య శిల్పాలలోని రామాయణ, భారత ఘట్టాలకు సంబంధించిన ప్రశ్నలను తాను అడుగగా విద్యార్థులు చాలా చక్కగా సమాధానం ఇచ్చారన్నారు. అలాగే విద్యార్థుల సందేహాలను తాను నివృతి చేశానని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా కొనసాగిస్తానని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజ



నంగా పులిహోరను మైదుకూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్, పూర్వపు హెచ్ఎం గోశెట్టి రామ్మోహన్ అందించారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగటానికి సహకరించిన జిల్లా విద్యాధికారి షంషుద్దీన్‌కు రచయిత,హెచ్ఎం,ఉపాధ్యాలు, విద్యార్థులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 68 మంది విద్యార్థులు, గణితోపాధ్యాయులు ఆనందరావు ఆంగ్ల ఉపాధ్యాయులు స్వర్ణలత, పద్మజ, రమాదేవి, హిందీ ఉపాధ్యాయురాలు మాధవిలత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ విశ్వం తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి




**కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** కడప జిల్లా పులివెందుల ఎంపీ కార్యాలయంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ఆర్ఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ప్రధాన కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బాల సుందరం,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి మాట్లాడుతూ,రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం నిరంతరం విద్యారంగ సమస్యలపై,అలాగే రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం పోరాడుతున్న సంఘమని ప్రశంసించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంత అభివృద్ధి కోసం ఆర్ఎస్ఎఫ్ చేపడుతున్న ఉద్యమాలు అభినందనీయమన్నారు. ఈ యాత్రను జయప్రదం చేయడానికి రాయలసీమ ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# మతిస్థిమితం లేని వ్యక్తిని పునరావాస కేంద్రానికి తరలించిన అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్



**ఖాజీపేట,మేజర్‌న్యూస్:** కడప,కర్నూల్ జాతీయ రహదారిపై ఖాజీపేట మండలం భూమయపల్లి గ్రామం సమీపంలో గత నాలుగు రోజులుగా గుర్తుతెలియని మతిస్థిమితం లేని వ్యక్తి ఒంటిపై బట్టలు లేకుండా సంచరిస్తున్నట్లు అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్ గుర్తించి కారుణ్య ఫౌండేషన్ నిర్వాహకురాలు అనూష కు తెలియజేయగా, వారు వెంటనే స్పందించి తమ టీం సభ్యుల సహకారంతో చర్యలు చేపట్టారు. మతిస్థిమితం లేని వ్యక్తికి తగిన బట్టలు ధరింపజేసి, అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, అనూష, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సతీష్ బాబు, కారుణ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. మానవత్వంతో స్పందించిన సేవా సంస్థల చర్యలను స్థానికులు అభినందించారు.

## మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం

### అతికారి వెంకటయ్య సంతాపసభలో నివాళులు

### రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



సిద్ధవటం మేజర్ న్యూస్ : జనసేన సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్య లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. సిద్ధవటం ఆకులవీధిలో గురువారం ఇటీవల మరణించిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన సీనియర్ నాయకులు స్వర్గీయ అతికారి వెంకటయ్య దశదిన కర్మ కార్యక్రమానికి, సుప్రీంకోర్టు మాజీ విశ్రాంత న్యాయమూర్తి గోపాల గౌడతో కలిసి హాజరై వెంకటయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ వెంకటయ్య మృతి నియోజకవర్గంలో తీరని లోటు అన్నారు. ఈ దుర్ఘటన నుంచి వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కరపత్రాలను విడుదల చేస్తున్న ఎస్టియూ నాయకులు



సుండుపల్లి మేజర్ న్యూస్ : ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయులకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను నిర్లక్ష్యం చేయడం తగదని ఎస్ టి యూ స్టేట్ కౌన్సిలర్ ఎన్ రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్ను ఏర్పాటు చేయకపోవడం పై రాష్ట్ర నాయకత్వం నిరసన గళంతో దశల వారి ఉద్యమానికి పిలుపునిస్తూ కరపత్రాలను విడుదల చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైన కాదని తెలిపారు. గురువారం సాయంత్రం యం పి పి సుండుపల్లి మెయిన్ పాఠశాల నందు సుండుపల్లి నాయకులు ఎస్టీయూ తలపెట్టిన కార్యక్రమ వివరాలతో కూడినటువంటి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అరిఫుల్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 మాసాలు గడుస్తున్నా పాత ప్రభుత్వ తీరును వ్యవహరించడం సరికాదని పిఆర్సి కమిటీని వెంటనే ప్రకటించి 30% ఐ.ఆర్ ప్రకటించడంతోపాటు పెన్షనర్స్ కి సర్వీసు ఉపాధ్యాయులకి ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్టియు నాయకత్వం కలసొచ్చే సంఘాలను కలుపుకొని ప్రభుత్వ అలసత్వంపై ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్ష మరియు ప్రధాన కార్యదర్శి లు బి భీమ్లా నాయక్,పి ఆంజనేయులు,సి పి ఎస్ జిల్లా కన్వీనర్ షేక్ అంజద్ బాషా, సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్,కే ప్రసాద్ రెడ్డి ,ఎం కృష్ణ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వం డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



కురబలకోట,మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విశ్వం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర కో-ఆర్డినేటర్ ప్రదీప్ ఆదేశాల మేరకు గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు సుభద్ర నాయకత్వంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రఘునాథరెడ్డి,ఎంపీడీవో గంగయ్య,బీటీ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ వై.ఎస్.మునిరత్నం హాజరయ్యారు.కళాశాల హెచ్ఓడీలు,అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణమన్నారు.ఓటు కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడిపై ఉన్న గొప్ప బాధ్యత అని,యువత ఓటు హక్కును అవగాహనతో వినియోగించుకోవాలని,నిజాయితీ,అభివృద్ధి,సేవాభావం ఉన్న అభ్యర్థిని ఎంచుకోవాలన్నారు.కొత్తగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లను ప్రత్యేకంగా సత్కరించి,స్వీట్లు తినిపించి,రోజా పువ్వులు,శాలువాలతో సన్మానం చేసి పుస్తకాలను బహుమతిగా అందజేశారు.అలాగే మై భారత్ - మై ఓట్ చైన్ లింక్ కార్యక్రమాన్ని ప్రారంభించి,ర్యాలీ మరియు మానవహారంతో ప్రజల్లో ఓటు అవగాహనను పెంపొందించారు.ప్రతి సంవత్సరం జనవరి 25న భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక ప్రజాస్వామ్య విలువలను బలపరిచే ఉద్దేశం ఉందని వక్తలు తెలిపారు.ఈ సందర్భంగా అందరూ ఒక ఓటు - ఒక బాధ్యత - ఒక బలమైన భారతదేశం అనే నినాదంతో ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

## రఘువీరా రెడ్డి గాంధీ సందేశ యాత్రకు విశేష స్పందన



మదనపల్లె,మేజర్ న్యూస్ : సీడబ్ల్యూసీ సభ్యులు,మాజీ మంత్రి ఎన్.రఘువీరా రెడ్డి చేపట్టిన చారిత్రాత్మక మహాత్మా గాంధీ సందేశ యాత్ర (పాదయాత్ర) రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాషీద్ ఈ యాత్రకు తమ సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా షేక్ బాషీద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం,పెరుగుతున్న విద్వేషాల నేపథ్యంలో మహాత్మా గాంధీ చూపిన శాంతిమార్గం ఆయన ఫిలాసఫీ ఎంతో అవసరమని పేర్కొన్నారు.రఘువీరా రెడ్డి చేపట్టిన ఈయాత్ర ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితం కాదని,కేవలం జాతీయ జెండాతో నిష్పక్షపాతంగా సాగుతుండటం హర్షించదగ్గ విషయమన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) నుండి గాంధీజీ పేరును తొలగించే ప్రయత్నాలు జరగడం,ఆయన ప్రతిష్టను దిగజార్చేలా విషప్రచారం చేయడం పట్ల షేక్ బాషీద్ ఆవేదన వ్యక్తం చేశారు.రఘువీరా రెడ్డి ఆశయానికి అనుగుణంగా నేటి విద్యార్థులకు,యువతకు గాంధీజీ గొప్పతనాన్ని,ఆయన సిద్ధాంతాలను వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ యాత్ర రాజకీయాలకు అతీతమైనదని,గాంధీ మార్గాన్ని అనుసరించే వారు,సమాజంలో శాంతిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ యాత్రకు సహకరించి జయప్రదం చేయాలని షేక్ బాషీద్ పిలుపునిచ్చారు.

## వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం





రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న విద్యార్థుల వసతి గృహంలో గురువారం సాయంత్రం పిల్లల తల్లి తండ్రుల ఆధ్వర్యంలో వసతి గృహ వార్డెన్ అమృత జోష్ణ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మంచి ఆహారం, బట్టలు, క్రమశిక్షణతో కూడిన ఎదుగుదలగా చర్యలు తీసుకుంటున్నారు.మీ పిల్లలకు ఏదైనా సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సన్నాహాలు చేస్తామని ఆమె అన్నారు.వంటల విషయంలో, ఇంకా ఏదైనా సమస్యల విషయాలలో నైనా తల్లిదండ్రులు తర్వాత వార్డెన్ అయిన నేను చూస్తున్నానని ఆమె తెలిపారు.అదే విధంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తును కాపాడడానికి నన్ను నియమించారని,ఏ విధమైన సహాయం మీ బిడ్డలకు అందిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నలు మూలలు నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు , వసతి సిబ్బంది పాల్గొన్నారు.

## కొండూరు రమాదేవి పార్థివదేహానికి నివాళులర్పించిన కూటమి నాయకులు



సుండుపల్లె మేజర్ న్యూస్ : కడప జిల్లా టి.సుండుపల్లి మండలం మడితాడు గ్రామం కోనేరువాండ్లపల్లికి చెందిన కొండూరు చక్రపాణి రాజు సతీమణి శ్రీమతి కొండూరు రమాదేవి మరణించడంతో ఈరోజు టీడీపీ నాయకులు వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మరియు మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శివకుమార్ నాయుడు, టీడీపీ నాయకులు యునియన్ భాషా, వెంకటేష్ నాయుడు, మన్నేరు రామాంజనేయులు, చంద్రశేఖర్ రాజు, పాపరాజు, సదాశివరాజు, బడిశెట్టి రవి, సాయిరాం రాజు, జెసిబి రాజన్న, జనసేన వీర మహిళ రెడ్డి రాణి మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని పౌరసరఫరాల గోడౌన్...!




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన పౌరసరఫరాల గోడౌన్ పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. గత నాలుగు దశాబ్దాలకు పైగా తంబళ్లపల్లెలో నిత్యవసర సరుకుల గోడౌన్ లేక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమయంలో పూర్తిగా బియ్యం, రేషన్ సరుకులు వర్షానికి తడిసి పనికిరాకుండా పోయేవి. అనంతరం పలు ప్రైవేట్ భవనాలలో నిత్యవసరాలు సరుకుల గోడౌన్ నిర్వహించారు. అయినా ఫలితం లేకపోవడంతో చివరిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉద్యానవన శాఖ (సెర్ఫ్) ఉత్పత్తిదారుల సమైక్య భవనంలో నెలకు రూ 8 వేల అద్దె భవనంలో పౌరసరఫరాల గిడ్డంగి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో సెర్ఫ్ భవనం ఎదురుగా పౌర సరఫరాల గిడ్డంగి పనులు పూర్తయి సిద్ధమైంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నూతన పౌరసరఫరాల గిడ్డంగిని సద్వినియోగం పరచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయండి.. డిప్యూటీ ఎంపీడీవో



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: పారిశుద్ధ్య పనులలో భాగంగా చెత్త సేకరణలో మనము ముందున్నామని ఐ వి ఆర్ కాల్స్ వస్తే ఒకటి నొక్కాలని డిప్యూటీ ఎంపీడీవోలు ప్రసాద్, మారుతి కుమార్ లు ప్రజలకు సూచించారు. గురువారం కోసువారిపల్లి లో డిప్యూటీ ఎంపీడీవోలు, కార్యదర్శి శ్రీనివాసరావులు డంపింగ్ యార్డ్ పరిశీలించి తడి, పొడి చెత్త సేకరణ విధానం, ఎరువు తయారీ పై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలోని పురవీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా తాగునీటి సమస్యలు, వీధిలైట్లు పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించి పారిశుధ్యం పాటించి ఐ వి ఆర్ కాల్స్ వస్తే ఒకటి నొక్కాలని కరపత్రాలు ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ జగన్ కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్; ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాయలసీమ బూత్ కమిటీ జోనల్ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు గుంటి వేదవ్యాస్ మర్యాదపూర్వ కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై , భవిష్యత్తులో రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసిపి విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించినట్లు భరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

## పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించండి...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: టిడిపి ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడి గత వైకాపా అరాచక పాలనతో నష్టపోయిన కార్యకర్తలను పార్టీ ప్రక్షాళనతో ఆదుకోవాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబును ఎద్దుల వారి పల్లి పంచాయతీ నడింపల్లి కు చెందిన సీనియర్ నాయకులు నరసింహనాయుడు, వెంకటరమణ, నారాయణ, ఆర్ చంద్ర లు కోరారు. గురువారం వారు సుగవాసి ప్రసాద్ బాబును ఆయన స్వగృహంలో పూలమాలలు ,దృశ్యాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. తంబళ్లపల్లె మండలంలో కూటమి అధికారంలో ఉన్నా మన పనులు జరగడం లేదని పార్టీకి కష్ట కాలంలో నిలబడి పని చేసినా ఫలితం లేకుండా పోతుందని ఇప్పటికైనా మీరు జోక్యం చేసుకొని పార్టీని గాడిలో పెట్టి కష్టపడిన నాయకులకు న్యాయం చేయాలని సూచించారు. దీనిపై సుగవాసి ప్రసాద్ బాబు స్పందిస్తూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు న్యాయం చేస్తామని త్వరలో తంబళ్లపల్లె పర్యటించి పార్టీని గాడిలో పెట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ సీఎం జగన్ పాలనను ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు

**- వైసీపీ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ తుర్లు ఆనంద్ యాదవ్**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీకి మరోసారి సీఎం కావాలని,ఆయన పాలనను ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని ఏపీ యాదవ సంఘం అధ్యక్షులు,వైఎస్సార్సీపీ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ తుర్లు ఆనంద్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని యాదవ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ జగన్మోహన్ రెడ్డి పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారన్నారు.నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధిచేకూర్చారన్నారు.తన తండ్రి మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా రంజక పాలన అందించారని కొనియాడారు.కరోనా కష్టకాలంలో సమర్ధవంతంగా పాలన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట వేసి ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన దార్శనిక నేత జగనన్న ఏపీకి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన వెల్లడించారు.

## ఎన్ డి సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రైల్వేకోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు స్థానిక పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ శ్రీనివాసులు చేతుల మీదుగా ఎన్ డి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నఎన్ డి సూర్య యాజమాన్యానికి పనిచేస్తున్న విలేకరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నేటి దినపత్రిక సూర్య నియోజకవర్గ ఇన్చార్జి బైసాని కిరణ్ కుమార్, బిజెపి నాయకురాలు కుప్పాల జ్యోతి, బిజెపి కార్యదర్శి కుప్పల కిరణ్ కుమార్, ఎస్ టి వి రిపోర్టర్ వేల్పుల సునీల్ కుమార్, ఆంధ్ర పత్రిక చిట్వేలి రిపోర్టర్ తుంగ భాస్కర్ నాయుడు మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## డ్రైవర్లు ప్రశాంతంగా ఉండాలి




రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే డ్రైవర్లు మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉండాలని రాయచోటి బ్రేక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప, డిపో మేనేజర్ మహేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆర్టీసీ డ్రైవర్లకు, సిబ్బందికి రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రేక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప, డిపో మేనేజర్ మహేశ్వర్ రెడ్డి లు హాజరై రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పై పలు సూచన, సలహాలు ఇచ్చారు. ఆర్టీసీ డ్రైవర్లు విధులలో ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. అన్నమయ్య జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే రవాణా శాఖ రూపొందించిన గోడ పత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ డ్రైవర్ లను, మెకానిక్ లను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకం, బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్.టి.ఐ నాగేంద్ర నాయక్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, పాల్గొన్నారు.

## గ్రూప్ 2 కు ఎంపికైన అభ్యర్థిని అభినందించిన మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు



సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లి మండల ముడుంపాడు గ్రామం పింఛ నివాసి గుండ్లపల్లి వెంకటేష్, నీలావతి కుమారుడు సురేంద్ర బుధవారం వెలువడిన గ్రూప్2 ఫలితాలలో ( చీఫ్ కమిషనర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ) గా ఎంపిక అయినట్టు తెలుసుకున్న మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు గురువారం గ్రూప్ 2 ఉత్తీర్ణత సాధించి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగం సాధించిన గుండ్లపల్లి సురేంద్రను వారి తల్లిదండ్రులను శాలవాను కప్పి పూలదండని వేసి సత్కరించి అభినందనలు తెలియజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మారవుల ప్రాంతమైన పింఛ గ్రామం నందు మెరిసిన సరస్వతి పుత్రుడు సురేంద్ర అని అన్నారు. అలాగే మండలంలో వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సురేంద్రాను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామస్తులు,పింఛ గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## రైల్వేకోడూరు రోడ్లపై ఆవుల సమస్యను పరిష్కరించని ఈవో గురు మోహన్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు స్థానిక టోల్గేట్, బస్టాండ్ వద్ద ఆవుల సమస్య ఎక్కువగా ఉన్నది వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మబ్బులో తిరిగి దగ్గరకు బ్రేక్ కొట్టలేము స్టూడెంట్స్, వ్యాపారస్తులు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఈఓ గురు మోహన్ గారు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించండి.
**కొండూరు సుదర్శన్ రాజు రైతు డిపో.**

## గ్రంధాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి


**- జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ భానుప్రకాష్**

**- మౌలిక వసతులపై రూ.45.35 లక్షలు మంజూరు**



వేంపల్లె మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలోని గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంధాలయాల ఛైర్మన్ భానుప్రకాష్ వెల్లడించారు. గురువారం స్థానిక గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు, పలు మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 63 లైబ్రరీలు, 91 పుస్తక కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. గతేడాది మార్చి నెలకీ 51,988 మంది పాఠకులు ఉన్నారన్నారు. 5.74 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రంధాలయాల్లో మౌలిక వసతులకు రూ.45.35 లక్షలు నిధులు మంజూరు చేసిందన్నారు. పిల్లల భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకుని మెరుగైన వసతుల కోసం దాతల సహకారంతో అభివృద్ధికి కార్యచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో అర్ధాంతరంగా ఆగిపోయిన కొత్త భవనాల నిర్మాణలకు రూ.3.50 కోట్లుజౌ అవసరమన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధుల విడుదలకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ రామమునిరెడ్టి, బిజెపి అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, గ్రంధాలయ అధికారిణి వనజ కుమారి, నాయకుడు మునగల చంద్ర తదితరులు పాల్గొన్నారు

## గుంతల రోడ్లు.. ప్రయాణపు పాట్లు..



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం నుండి ప్రధాన రహదారులు గుంతల మాయమై వాహనదారులతో బాటు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారుల ప్రయాణాలలో పలు ప్రమాదాలు జరిగి వాహన చోధకులు ఆసుపత్రి పాలవుతున్నారు. తంబళ్లపల్లె నుండి ములకలచెరువు, దేవలచెరువు, పెద్దమండెం రహదారులలో పలుచోట్ల గుంతలు ఏర్పడి పర్యాణాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ములకలచెరువు రహదారిలో వారికి సంబంధించిన భారీ వాహనాల తో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు మొలకలచెరువు రహదారి తో పాటు ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలు పూర్తి ప్రమాదాలను నివారించాలని వాహన దారులు, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నందలూరు మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ నందలూరు వారి 27వ వార్షికోత్సవము సందర్భంగా అధ్యక్షుడు వేపగుంట సాం రాజ్ అధ్వర్యంలో వైస్సార్ కడప జిల్లా స్థాయిలో క్రీ "శే" డాక్టర్ అరిగె సుబ్రహ్మణ్యం అన్నమయ్య యూనివర్సిటీ మాజీ డీన్, రాజంపేట,వారి 'జ్ఞాపకార్థం గురు వారం విద్యార్థిని - విద్యార్థులకు విద్యా రంగంలో పోటీలు విస్ డమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గురుజాడ నగర్, అరవపల్లి నందు వ్యాసరచన ఇంగ్లీష్ ఉ తెలుగు లో 12 స్కూల్ లు పాల్గొన్నవి . ఈకార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ముఖ్య అతిధితులు: యల్. నాగయ్య, డీప్యూటీ డి ఇ వొ,నందలూరు, సభా అధ్యక్షులు: హెచ్. ఆనందకుమార్, అడ్వకెట్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి పోటీ పరీక్షలు పాల్గొన్నడం వల్ల వారి పెద్ద పెద్ద వ్రాత పరీక్షలు నందు ఎంతో సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విస్డం పాఠశాల ప్రధానోధ్యాయురాలు వలిమి రాధ, వెంకట రమణ నాగిరెడ్డి పల్లి పాఠశాల ప్రధానోధ్యాయుడు, మరియు అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ సిఐ శ్రీరాం బదిలీ ఆంతర్యమేమి --- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వన్ టౌన్ సిఐ శ్రీరాం బదిలీ ఆంతర్యమేమిటని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరు లో అధికారులు అవినీతి చేయకూడదని ప్రమాణం చేయిస్తారని, కానీ నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న వన్ టౌన్ సిఐ శ్రీరాం ను మాత్రం 40 రోజుల్లోనే బదిలీ చేయించారని, దీనిపై ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. శ్రీరాం కు ముందు సిఐ గా వున్న తిమ్మారెడ్డి చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారని ఎమ్మెల్యే బదిలీ చేయించారని, కానీ ప్రస్తుతం అధికార పార్టీ కి అనుకూలంగా వ్యవహరించడం లేదని బదిలీ చేయించారా, అసలు అతనిని బదిలీ చేయించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వన్ టౌన్ పరిధిలో నిజాయితీగా విధులు నిర్వహించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలను నివారించడం, ఎమ్మెల్యే అనుచరుల యొక్క వైన్ షాపులను, నాయకులను ఇబ్బందికి గురి చేస్తున్నాడనే సిఐ శ్రీరాం ను బదిలీ చేయించారని విమర్శించారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో ఈ సిఐ ఉంటే కష్టమని, అరాచకాలు చేయలేమని నారా లోకేష్ వద్దకు, డిజిపి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మొరపెట్టుకుంటే ఆఘమేఘాల మీద సిఐ ట్రాన్ఫర్ జరిగిందని విమర్శించారు. భవిష్యత్తులో వైసీపీ అధికారంలోకి రాగానే సిఐ శ్రీరాం ను, అటువంటి పోలీస్ అధికారులమే ప్రొద్దుటూరు కు రప్పిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, జడ్పీ వైస్ ఛైర్మన్ శారద, మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, అనిల్, నాగేంద్ర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు ఓబుళరెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి

### - జనగణనకు సచివాలయాల సిబ్బంది సిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశానిర్దేశం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజలకు సంతృప్తికరస్థాయిలో సేవలు అందించాలని,జనగణనకు గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జనగణన,ఎన్ఎస్ఎంఈ పార్కులు,ద్వారా అందించే సేవలు,అక్షర ఆంధ్ర,దేవాలయాలలో అందించే సేవలు,రెవెన్యూ సేవలు,ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు,అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు,రవాణా శాఖలో అందించే సేవలు తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ,తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి మదనపల్లె కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణ శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జనగణనపై జిల్లా కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని జిఎస్ డబ్ల్యుఎస్ సిబ్బంది జనగణనలో పాల్గొంటారని తెలిపారు.ప్రజలు తమ వివరాలను జనగణన వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచి వాట్సాప్ ద్వారా సేవలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.దేవాలయాలలో అందించే సేవలు,రెవెన్యూ సేవలు,ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు,అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు,తదితర అంశాలలో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు.యూరియా అందుబాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు.భూముల రీసర్వే ఫ్రీ పథకం నీటి సరఫరా మరియు వీధిదీపాలు తదితరాంశాలలో ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలపై సమీక్షించుకొని,అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రజల సంతృప్తికర స్థాయిని పెంచాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు.జనగణనపై గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వాట్సాప్ ద్వారా అందుకునే సేవలను పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సేవలందించాలని,తగినంత సిబ్బంది ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ,డిఆర్ఓ మధుసూదనరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 కు ఎంపికైన అమ్మిరెడ్డి గంగాధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన అఖిలభారత రెడ్డి సంఘం

### - గంగాధర్ రెడ్డిని అభినందించిన పలువురు రెడ్డి సంఘం నాయకులు - అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ : ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో పొద్దుటూరు మండలం నక్కల దీన్నే గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు అమ్మిరెడ్డి గంగాధర్ రెడ్డి గ్రూప్ 2 అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం గంగాధర్ రెడ్డిని నక్కల దీన్నే గ్రామంలో అఖిలభారత్ రెడ్డి సంఘం పొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు ఇరగంరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందని అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుజగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి , రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆసం దస్తగిరి రెడ్డి , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కందుల వాసంతి రెడ్డి, పొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షులు ఇరగంరెడ్డి శివారెడ్డి,ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు గజ్జల వేమారెడ్డి, రాజుపాలెం మండల అధ్యక్షులు నారు వెంకట భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో గంగాధర్ రెడ్డి ఎస్ ఐ పోస్టుకు ఎంపికైనందుకు అభినందనలు అని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచి ఉన్నత స్థాయిలో వెళ్లాలని వారు సూచించారు. వైఎస్ఆర్ జిల్లాలో చాలామంది రెడ్డి బిడ్డలు గ్రూప్ 2 కు ఎంపికైనందుకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కోటా ఓబులరెడ్డి, అమ్మిరెడ్డి రమణారెడ్డి (చిన్నా ) కొరపాడు సర్పంచ్ దనిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గంగారెడ్డి బంధువులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కే. యల్. యం లో కెజీసీఈటీ--2026 పోస్టర్ ఆవిష్కరణ

### ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏపీ సెట్‌పై అవగాహన, పేద విద్యార్థులకు విద్యావకాశాల లక్ష్యం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏపీ సెట్ పరీక్షపై అవగాహన కల్పించడంతో పాటు సాధనకు అవకాశం ఇచ్చి, పేద విద్యార్థులకు ఫ్రీషిప్‌లు, స్కాలర్‌షిప్‌ల రూపంలో విద్యావకాశాలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న కందుల గ్రూప్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ --2026 పోస్టర్‌ను యం ఈ ఐ యల్ కంపెనీ అధికార ప్రతినిధి, సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్ రెడ్డి మరియు డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, వైస్ చైర్మన్, కందుల గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (అటోనమస్) కలిసి ఆవిష్కరించారు. స్వర్గీయ కందుల శివానంద రెడ్డి జ్ఞాపకార్థం, మాజీ కరస్పాండెంట్, కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్, కడప వారి స్మరణార్థంగా 2021 సంవత్సరం నుంచి ఈ కెజీసీఈటీ పరీక్షను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు ఏపీ సెట్ పరీక్షా విధానం, ప్రశ్నాపత్ర నమూనా, సమయ నిర్వహణ వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, గత ఐదేళ్లుగా ఈ పరీక్షను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ--పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతమైన పేద విద్యార్థులు ఆర్థిక కారణాల వల్ల ఉన్నత విద్యకు దూరం కాకుండా చేయడమే కెజీసీఈటీ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రతిభ ఆధారంగా ఉచిత విద్య, ఫ్రీషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయం అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కందుల గ్రూప్ కట్టుబడి ఉందన్నారు. యం ఈ ఐ యల్ కంపెనీ ప్రతినిధులు ఈ సామాజిక బాధ్యతా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కె.ఎస్.ఆర్.ఎం. ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్‌కు అభినందనలు తెలిపారు. అలాగే ఆన్-క్యాంపస్ డ్రైవ్ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ వైస్ చైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి (సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్, మేఘా కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్), శ్రీ సునీల్ కుమార్ (రీజినల్ హెచ్‌ఆర్, యం ఈ ఐ యల్), కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్, కె.ఎల్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ విమెన్ ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమ్మ, డాక్టర్ వేణుగోపాల్ (డీన్ -- ఇండస్ట్రీ రిలేషన్స్), డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి (డీన్ -- అడ్మిషన్స్), అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ దారి పూల దారి

## కనువిందు చేస్తున్న కాగితాల పూలు



**పులివెందుల మేజర్ న్యూస్::** పులివెందుల మోడల్ టౌన్ లో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్డు మధ్యలో పూల మొక్కలను వేసి ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ద్విచక్ర వాహనాదారులు బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు ఈ పూలను చూసి ఈ దారి పూలదారి అంటూ ఎంత అందంగా ఉన్నాయో అంటూ చర్చించుకుంటున్నారు. రోడ్డుకు మధ్యలో రకరకాల కాగితాల పూలు ప్రజలను కనువిందు చేస్తున్నాయి చూడముచ్చటగా ఉన్న ఈ కాగితాల పూలు రకరకాలుగా ఉండడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

## వైకాపా యుఏఈ కన్వీనర్‌గా సయ్యద్ అక్రమ్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలం మడితాడు కు చెందిన సయ్యద్ అక్రమ్‌ను దుబాయ్ వై.యస్.ఆర్ పార్టీ కన్వీనర్‌గా నియమించారు. ఈ సం దర్భంగా అక్రమ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ పార్టీ అభ్యు న్నతి కొరకు అను నిత్యం పని చేస్తానన్నారు. దుబాయ్ సీనియర్ నాయకులు,పాత కమిటీ సలహా సూచనలతో కొత్త సభ్యులతో కలిసి 2029లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకునే దిశగా ముందుకు వెళ్తానని చెప్పారు. వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 2019లో కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలతో పాటు ప్రవా సాంధ్రులకు ఆదుకున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. తనపై నమ్మకంతో దుబాయ్ కన్వీనర్ గా నియమించిన పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు సహకరించిన కడప, రాజంపేట పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి,పి. మిథున్ రెడ్డి లకు వై.యస్.ఆర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి కి, ఏ. అమర్నాథ్ రెడ్డికి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా లకు ధన్యవాదాలు తెలిపారు.రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కె. సురేష్ బాబు,ఎన్.ఆర్.ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివ రెడ్డి,గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్‌లకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## మేఘ కంపెనీ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** 2026 నూతన సంవత్సరంకి సంబంధించి మేఘ ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్ ను కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆవిష్కరించారు.గురువారం ఉదయం పులివెందుల లోని స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణలతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మేఘ కంపెనీ రాబో యే కాలంలో రైతులకు మరింత తోడ్పాటు అందించాలని అని,అలాగే ఆంధ్ర ప్రదేశ్‌లో కంపెనీ మరింత విస్తరించాలని,రైతులకు సకాలంలో డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలు అందించాలని రైతుల శ్రేయస్సు కొరకు పని చేసి,మరింత మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ వల్లా సునీల్ కుమార్,డీలర్ రాజీవ్ రెడ్డి,నబీ రసూల్,నాగప్ప,జర్మియా, మునాఫ్ ఉన్నారు.

## అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల డీలర్ల పై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఎరువులను అధిక రేట్లతో అమ్ముతున్న దొంగడీలర్లను అరెస్టు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో ఎరువుల డీలర్లు యూరియా, పొటాష్, పురుగు మందులు అధిక రేట్లతో రైతుల వద్ద ముక్కు పిండి వసూలు చేయడం చాలా దారుణమని పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. అనంతరం పోరుమామిళ్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో ప్రతి చెరువు నిండుకుండలా ఉండి అన్ని ప్రాంతాలలో ఒకేసారి వరి, సొద్ద మిరప, పత్తి, అరటి లాంటి పంటలకు , అవసరమైన యూరియా, పొటాష్, గుళికలు , పురుగు మందులు అవసరం ఎంతైనా ఉంది. ఇదే అదునుగా యూరియా 450 రూపాయలు అధిక రేట్లు తో అమ్మడం ఒకపక్క అయితే,మరోపక్క సచివాలయాల్లో రైతుకు అవసరమైన ఎరువులు పురుగుల మందులు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు అయిపోతాయో అర్థం కాని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సచివాలయాల్లోకి వచ్చిన ఎరువులు కొంతమంది బడా బాబులకు మాత్రం రాత్రికి,రాత్రి ట్రాక్టర్ లు, ఆటోలతో తోలడం, చిన్న చిన్న సన్న కారు రైతులకు ఎప్పుడు సచివాలయం వద్దకు వెళ్లిన స్టాక్ వచ్చింది, అయిపోయింది అన్న పదము తప్ప వేరే పదం సచివాలయ సిబ్బంది చెప్పడం లేదన్నారు. రబీ పంటలకు అవసరమైన వాటి కోసం రైతులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని దుకాణ యజమానులు ప్రభుత్వ రేటు 266 రూపాయలు ఉంటే, వారు దాదాపు 400 నుండి 450 రూపాయలు రైతుల నుండి దౌర్జన్యంగా వసూలు చేయడం చాలా బాధాకరం అని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రభుత్వం ఒక వైపు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు అందుబాటులో ఉన్నాయి ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని చెప్పింది . మరి బజారులోకెళితే రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి దీని వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దుకాణదారుల పైన క్రిమినల్ కేసులు పెట్టి వారి లైసెన్సులను రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. ఇలాగే దుకాణాల దారులు వ్యవహరిస్తే రైతులతో కలిసి ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని, తక్షణమే సంబంధిత అధికారులు అలాంటి దుకాణదారుల పై దృష్టి పెట్టి వారిపైతగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, సఫా, పీరయ్య, చాంద్ భాష, రాయప్ప, నబి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### సీనియర్ బ్యాంక్ మేనేజర్ సందీప్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న విశిష్ట సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ సీనియర్ మేనేజర్ సందీప్ రెడ్డి కోరారు. స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి ఏపీజీబీ సేవలను విద్యార్థులకు విపులంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు నందు ఏటీఎం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ తదితర సేవలను వినియోగించుకోవాల న్నారు. ఇన్సూరెన్స్ కిమ్స్ గురించి పూర్తి వివరాలను ఆయన విద్యార్థులకు విశదీకరించారు. ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంకు నందు విద్యార్థులకు విద్య రుణాలు అందజేస్తాం అన్నారు. అలాగే స్వగృహ రుణాలు, మార్ట్ గేజ్ రుణాలు, వ్యవసాయ, వాహన వాహన రుణాలను కూడా అందజేస్తామని కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అలాగే ప్రతిభా విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్, చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు రాఘవ, విద్యార్థులు పాల్గొన్నారు,

## గోపుర నిర్మాణానికి ప్రత్యేక పూజలు

### మానవత అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ ఆలయ గోపురం నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు అన్నారు. గురువారం ఆల య కమిటీ సభ్యుల పిలుపు మేరకు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవత చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, టిడిపి నాయకుడు రజనీకాంత్ రెడ్డి లు పాల్గొని భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మానవత సభ్యులు మాట్లాడు తూ రామాలయ నిర్మాణం భక్తుల సహకారంతో దశలవారీగా పురోగమిస్తోంద న్నారు. ఆధ్యాత్మిక చైతన్యానికి ఆలయాలు కీలకపాత్ర పోషిస్తాయని, తమ సంస్థ తరుపు పూర్తి మద్దతు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## 31నే పింఛన్ల పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31నే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో 31నే వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31నే తమ ఇళ్ల వద్దే ఉండి పింఛన్లను తీసుకోవాలన్నారు ఎవరు కూడా సచి వాలయం వద్దకు గాని ఇతర ఆఫీసుల వద్దకు గాని వెళ్ళవలసిన అవ సరం లేదన్నారు ఇంటి వద్దనే ఉంటే మున్సిపల్ సచివాలయ ఉద్యోగ స్తులు వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు ఈ అవకాశాన్ని పింఛన్ దారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## శిక్షణ ఫలాలు యువతకు చేరాలి

### వై.వి.యు.వి.సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : శిక్షణలో పొందిన జ్ఞానము విద్యార్థుల చెంతకు చేరి వారికి ఉపయోగ పడినప్పుడే శిక్షణలు సార్థకత అవుతాయని యోగివేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.జాతీయ సేవా పథకం యువతలో ఆరోగ్యకర జీవనశైలి,, ప్రోత్సాహం అనే అంశంపై నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమం గురువారం సాయంత్రం ముగి సింది. ముఖ్యఅతిథిగా హాజరైన యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించిన ఆర్.జి.ఎన్.వి.ఐ.డి. సంస్థను, వైవియూఎన్ఎస్ఎస్ సమన్వయకర్తను, శిక్షణలో పాల్గొన్న పీ.వో. లను అభినందించారు

ఆరోగ్యంపై అవగాహనతో సమాజ, దేశ సేవలో యువతను భాగస్వా ములను చేయాలని పి.వొ.లకు సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. వి. బ్రహ్మారెడ్డి ఆరోగ్యకర జీవనశైలిలో సీ.పీ.ఆర్ ప్రథమ చికిత్స ప్రత్యక్ష ప్రదర్శనలు చేసి అవగాహన కల్పిం చారు. తణుకు వెటర్నరీ కాలేజ్ డా. అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువ తపై సోషల్ మీడియా ప్రభావం, దాని వల్ల కలిగే సమస్యల అవగాహన కల్పించారు. సోషల్ మీడియా దుష్ప్రభావాల నుండి ఎలా బయట పడాలి అనే అంశాలపై వివరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్. వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ అర్థవంతంగా ముగిసిందన్నారు. శిక్షణకు సహకరించిన ఆర్ జి ఎన్ వి ఐ డి సంస్థ కు, విసి, రిజిస్ట్రార్ కు, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులు 40 మంది శిక్షకుల కు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డా. రాజగోపాల్ రెడ్డి, కార్యక్రమాధికారులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు.

# ఫిబ్రవరి 1న ఆలయ వార్షికోత్సవం

వేంపల్లె మేజర్ న్యూస్: ఫిబ్రవరి 1వ తేదీ స్థానిక శ్రీషిర్డీసాయి బాబా ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి వారికి అభిషేకం, విశేష పూజల అనంతరం శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామని, భక్తులందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అసాంఘిక కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి



పులివెందుల మేజర్ న్యూస్: నేరాలు తగ్గించేందుకు పులివెందుల డివిజన్లో పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో డిఎస్సి మురళి నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల రేటు తగ్గించాలని ఉద్దేశంతో పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. అందులో భాగంగా పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 12 కేసులు పూర్తిచేసి ఆ కేసుల్లో 22 మంది నిందితులకు శిక్షపడేలా చేశామన్నారు. సత్ప్రవర్తన కలిగిన పలువురుని రౌడీ షీటర్ జాబితా నుంచి తొలగించేందుకు సంబంధిత విచారణ కొనసాగుతుందన్నారు. అలాగే వేంపల్లి వేముల లింగాల సింహాద్రిపురం మండలాల పరిధిలోని నమోదైన కేసులను న్యాయస్థానంలో విచారణ పూర్తి చేసి నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులకు మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు పదివేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పులిచ్చిందన్నారు. పులివెందుల డివిజన్ వ్యాప్తంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన రౌడీలమని బెదిరించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రమణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రావతి రిజర్వాయర్ వద్ద గౌతమ్ ఆదాని రాకతో భద్రత ఏర్పాట్లు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలో ఫిబ్రవరి 1వ తేదీన ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతం ఆదాని రానున్న నేపథ్యంలో, పార్నపల్లి గ్రామ పరిధిలోని చిత్రావతి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, రూరల్ సీఐ ఎన్.వి.రమణ, ఆర్డీవో చిన్నయ్య, ఎస్సై డి. జగదీశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నియంత్రణ, విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య సేవల వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, మరియు ఆర్ఎంపి సిబ్బంది కూడా ఈ తనిఖీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ గౌతం ఆదాని వంటి ప్రముఖ వ్యక్తి రాక సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. పోలీస్ శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం అని ఆయన తెలిపారు. అలాగే రూరల్ సీఐ ఎన్.వి.రమణ మాట్లాడుతూ హెలిప్యాడ్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నాం. ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ ఏర్పాట్లు, అత్యవసర సేవల అందుబాటులో ఉండేలా పూర్తి ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరుతున్నాం అని ఆయన అన్నారు. అలాగే ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేంద్ర, ఆర్ఐ గంగాధర్ యాదవ్, విద్యుత్ ఏఈ రమేష్ బాబు,అన్ని శాఖల అధికారులు ఉండి ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.

# శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు..!



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలోనిశ్రీ శనైశ్చర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు మద్దిబోయిన లక్ష్మీనరసమ్మ యానాదిరెడ్డి తెలిపారు.బద్వేల్ పట్టణంలోని శ్రీ దత్తసాయిబాబా ఆలయ పాలంగణంలో వెలసియున్న శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయస్వామి ఆలయము ప్రక్కన నూతనంగా ప్రతిష్ఠించబడిన శ్రీ కాలభైరవ స్వామి సహిత శ్రీ శనైశ్చర స్వామి ఆలయంలో జనవరి 31వ తేదీ శనివారం 'శనిత్రయోదశి' పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారికి అభిషేకాలు, తైలాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించబడతాయని తెలిపారు. జాతక రీత్యా , వ్యాపార అభివృద్ధి లేక ఇబ్బందులు పడుతున్న వారు ఈ పూజలలో పాల్గొనవచ్చని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ కోరింది. వివరాలకు 9440255160, 9985657364 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

## - బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ టి.మల్లీశ్వరి

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని చంద్ర కాలనీ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2026 - 27 విద్యా సంవత్సరానికిగాను ఐదవ తరగతి మరియు జూనియర్ ఇంటర్లలో ప్రవేశం కొరకు 6,7 తరగతిలో ఉన్న ఖాళీల అర్హులైన బాలికలకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ టి.మల్లీశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు స్వీకరణ జనవరి 22 నుండి ఫిబ్రవరి 19 2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేసుకోవచ్చని తల్లిదండ్రులు గమనించవలసిందిగా తెలిపారు.దరఖాస్తు చేసుకోవలసిన వారు నెట్ సెంటర్లకు వెళ్లి http://apbragcet.apcfss.in ఈ క్రింది లింకు ద్వారా ఈ గడువు లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ పోటీలు




కలసపాడు మేజర్ న్యూస్ : హరిత ఫౌండేషన్ అధ్వర్యంలో కలసపాడు,కాశీనాయన మండలాల విద్యార్థులకు భారత రాజ్యాంగ మౌలిక అంశాలు అన్న అంశం పై వక్తృత్వ పోటీలలో మొదటి బహుమతి సాధించిన జడ్పీహెచ్ఎస్ తెల్లపాడు. ,విద్యార్థిని కొవ్వూరు జైష్ణవి కి కలసపాడు ఎస్ టి యు శాఖ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాశీనాయన ఎంఈఓ నిర్మల ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ వాకా చంద్రశేఖర్ గైడ్ టీచర్ ప్రభు విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లె అభివృద్ధిలో ఎంపి మిథున్ రెడ్డిది ప్రత్యేక ముద్ర

## - ఎంపి మిథున్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది - వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశంసలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిథున్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,చేసిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం మదనపల్లె వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.వి మిథున్ రెడ్డిపై విమర్శలు చేసేవారు నియోజకవర్గ అభివృద్ధి కూడా చూడాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వంలో నాయకులు పదవుల కోసం పెద్దిరెడ్డి కుటుంబంపైన విమర్శలు చేయడం దినచర్యగా మారిందని విమర్శలు గుప్పించారు.పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపి మిథున్ రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదని హితవు పలికారు.మదనపల్లె నియోజకవర్గంలో మిథున్ రెడ్డి మార్క్ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు.మదనపల్లెను మెడికల్,ఎడ్యుకేషనల్ హబ్ చేయాలనే సంకల్పంతో మదనపల్లెకు మెడికల్ కాలేజ్,కేంద్రీయ విద్యాలయం కోసం చేస్తున్న కృషి అమోఘమన్నారు.మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో చేపడితే అన్నివిధాలా నష్టం చేకూరుతుందన్నారు.నియోజకవర్గానికి ఐదుకోట్ల రూపాయలు ఎంపి నిధులు మంజూరు అయితే మొత్తాన్ని ఐదు మున్సిపాలిటీలు,30 మండలాలో ఖర్చు చేస్తున్నారని వివరించారు.మదనపల్లెలో నిర్వహించిన ప్రజా దర్బార్ నందు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి సుమారు రూ.70 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించారన్నారు.కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం 2025 నవంబరులో కేంద్ర ప్రభుత్వం నుంచి స్థలసేకరణ కోసం ఆదేశాలు వచ్చినా ఇప్పటి వరకు స్థలం చూపక పోగా,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్లో ఉందని,కేవలం ఎంపి మిథున్ రెడ్డికి పేరు వస్తుందని తొక్కిపెట్టారని ఆరోపించారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు ద్వారా అందరికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో మదనపల్లెకు మెడికల్ కాలేజ్ తెస్తే అర్ధాంతరంగా నిలిచిపోయిందని,ప్రభుత్వమే మెడికల్ కాలేజ్ నిర్వహించాలని ఎంపి మిథున్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారని గుర్తుచేశారు.మదనపల్లె చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం అందజేసినారని వెల్లడించారు.మదనపల్లె,తంబళ్లపల్లె,పీలేరు,పుంగనూరు ప్రజల సౌకర్యార్థం సిటిఎం నుంచి చెన్నై వరకు ప్యాసింజర్ రైలు ఎర్పాటు చేయాలని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారని వెల్లడించారు.చెన్నై ప్యాసింజర్ రైలు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని,రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులు చెన్నై ప్రాంతానికి తరలించడం సులభంగా వుంటుందని వెల్లడించారు.రాజంపేట పార్లమెంటు అభివృద్ధిలో ఎంపి మిథున్ రెడ్డి కృషి అమోఘం అని అందుకే మూడు సార్లు పట్టం కట్టారని స్పష్టం చేశారు.కేవలం రాజకీయ అవసరాల కోసమే కొంతమంది అనవసర విమర్శలు చేస్తున్నారని,వారికి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శీలం రమేష్,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ప్రసాద్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నాగమణి,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి నేతలు

**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి నేతలు.. టిడిపి పట్టణ అధ్యక్షుడు కనీస వేతనాల సలహా కమిటీ డైరెక్టర్ దాసరి బాబు మాట్లాడుతూ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా మా ఎమ్మెల్యే సిద్ధం. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి విషయంలో కలిసి నిధులు తీసుకొచ్చి కలిసి అభివృద్ధి చేద్దామన్నారు. మిల్లు శీను, పిఏలు రాజకీయం చేస్తున్నారంటున్నారు అవాస్తవం.స్థానిక లీడర్లకు ప్రజలు సమస్యలు చెప్పాలి వారు అందుబాటులో లేనప్పుడు పిఏలకు చెప్పండి అప్పుడు కూడా పని కాకపోతే నాకే ఫోన్ చేయండి అని చెప్పిన ఎమ్మెల్యే మా పుట్టా సుధాకర్ యాదవ్.మండల లీడర్లు మున్సిపాలిటీ లీడర్లు మాత్రమే రాజకీయం చేస్తున్నారు ప్రజా సమస్యలు అధికారులకు చెబుతున్నారు. నాలుగు మండలాల ఇన్చార్జిలు రెడ్డి సామాజిక వర్గం ఉన్నారు, ఒకరు యాదవ్, మున్సిపాలిటీకి బలిజలు అధ్యక్షులుగా ఉన్నారు. మీరు 4 సార్లు ఎమ్మెల్యే అయినా మీరు చేసిన అభివృద్ధి రెండు సంవత్సరాల్లో మా ఎమ్మెల్యే చేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి చేస్తున్నారు మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే మీరు మాట్లాడుతున్నారు అని విమర్శించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ కులాల మధ్య కుంపట్లు పెట్టడం మానుకో ఒప్పుకునే ప్రసక్తి లేదు.కులాల గురించి మాట్లాడి మీ స్థాయిని తగ్గించుకున్నారు. బీసీ నాయకుడు ఎమ్మెల్యే కావడం సహించలేకున్నారు. గతంలో ఒక అధికారి వస్తే మీరు నెలరోజులు రానివ్వలేదు జమ్మలమడుగు ఎమ్మెల్యే చెబితే ఒప్పుకున్నారు.హరి అనే పిఏ మైదుకూరు నియోజకవర్గ విషయాలు అసలు పట్టించుకోరు. ప్రతి వ్యవస్థలో ప్రతి ప్రాంతానికి ప్రతి వస్తువుకు ఒక కలెక్షన్ ఏజెంట్లు పెట్టిన చరిత్ర మీది. రిత్విక్ కంపెనీ పనులను ఆపి డబ్బు తీసుకుంది ఎవరు మీరు చేసింది అందరికీ తెలుసు. వీకెండు ఎమ్మెల్యే కాదు మిమ్మల్ని అందరికీ ఎండు చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే.వ్యాపారాలు చేసుకోకుండా మీలా కలెక్షన్లు తీసుకోవడం మా ఎమ్మెల్యే చేతకాదు. సంక్రాంతి పండుగకు ఈ సంవత్సర మాత్రమే రాలేదు.వ్యక్తిగత కారణాలవల్లే రాలేదు.మీ హయాంలో కాంట్రాక్టర్ లు వేరే జిల్లాల వాళ్ళు కాదా. పనులు మైదుకూరు వాళ్లకి ఇచ్చారా. మీ నాయకులను మీరు బాగా చూసుకుంటే ఇ వి మహేశ్వర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి,రామ గోవిందరెడ్డి,ఎందుకు రావడం లేదు.మీ నాయకులు డైరెక్టు ఎంపీ అవినాష్ రెడ్డి దగ్గరికి వెళ్తున్నారు ఎందుకు. మీరు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేపిస్తే ఉద్యోగులే వద్దని చెప్పారు.అభివృద్ధి కోసం సలహాలు




ఇమ్మన్నారు. కులాల కుంపట్లు పెడితే ఒప్పుకునే ప్రసక్తి లేదు అని విమర్శించారు. చాపాడు మండల టిడిపి అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ రఘురాం రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అల్లాడుపల్లె సర్పంచ్ కిషోర్ రెడ్డిని అడ్డుపెట్టుకొని ఇసుక దోపిడీకి పాల్పడ్డాడు ఏటిని కొల్లగొట్టారు. చాపాడు పోలీస్ స్టేషన్ పక్కన మూడు ఎకరాల బ్రాహ్మణుల భూమికి చిల్లర ఇచ్చి 10 కోట్ల రూపాయలు దండుకున్నారు. 35 ఎకరాల ఎస్సీల భూములు కబ్జా చేసి 90 ఎకరాల చాపల చెరువు పెట్టి గుత్త తీసుకుంటున్నావు. మీ అవినీతి చిట్టా చెప్పాలంటే ఒక రోజు అంతా పడుతుంది.10% కమిషన్‌తో నరసింహారెడ్డికి పనులన్నీ అప్పజెప్పారు. పెద్దాయనగా మీకు గౌరవం ఇస్తున్నాం ఆ గౌరవాన్ని కాపాడుకోవాలి పోగొట్టుకోవద్దు. దువ్వూరు మండల టిడిపి అధ్యక్షుడు బొరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి టీడీపీ నాయకులకు విలువ ఇవ్వలేదు యాదవులను పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని అన్నారు.మాకు విలువ ఇవ్వకుంటే మేమే మా నాయకునికి చెప్పుకుంటాం మీకేంటి బాధ.మాకు విలువ ఇవ్వడం లేదని ఎవరైనా మీకు చెప్పారా. దేవాలయాలకు చందాలు ఇవ్వడం లేదని అన్నారు. మీరు ఎంత ఇచ్చారో మా నాయకుడు ఎంత ఇచ్చారు అన్నది లిస్టు రాద్దామా అని విమర్శించారు. ఖాజీపేట మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజా సమస్యలు తీర్చడంలో అలుపెరుగని నాయకుడు. కన్నెల వాగు చెరువుకు 50 సంవత్సరాలు నుండి ఒక చుక్క నీటిని పెట్టలేని వ్యక్తి మీరు.ఎమ్మెల్యే అయినా నెల రోజులలోనే కన్నెల వాగు చెరువు అభివృద్ధి చేసి నీటిని నింపిన ఘనత సుధాకర్ యాదవ్ ది అని విమర్శించారు. ఈ కార్యక్రమం లో అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలు అందించాలి

## జిల్లా జేసీ డా. నిధి మీనా



**కడప, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై ప్రజల నుండి సంతృని వ్యక్తం చేసేలా.. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా జేసీ డా. నిధి మీనా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, పీఆర్ ఆర్‌డి, పంచాయతీ సేవలు, సివిల్ సప్లైస్, ఆర్‌డబి – ఏపీఎస్‌ఆర్టీసీ, రెవెన్యూ – రిజిస్ట్రేషన్ సేవలు, నీటిపారుదల – నీటిపారుదల నీటి సరఫరా, జీఎస్‌డబ్ల్యూఎస్ – జీఎస్‌డబ్ల్యూఎస్ సేవలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు.సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, సజావుగా గ్యాస్ సరఫరా చర్యలు, ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జ్యువలరీ షాప్ యజమానులకు సూచనలు ఇచ్చిన పోలీస్ డిపార్ట్మెంట్



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు అర్బన్ రులల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి మరియు ఎస్ ఐ కె.వెంకట రమణ మైదుకూరు పట్టణం నందు గల బంగారు షాపుల యజమానులను పిలిపించి బంగారం, వెండి విలువ పెరిగినందున షాపులో ఉన్న బంగారు, వెండి వస్తువుల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవలెను అని ఖచ్చితంగా సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలని సూచనలు సలహాలు ఇవ్వడమైనది. అట్లాగే కుదువ పెట్టుకున్న బంగారు, వెండి వస్తువులు యజమానికి తెలియకుండా కరిగించరాదని చెప్పడమైనదని తెలియజేశారు

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ట్రైయినీ ఐసీఆర్పీల కు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**కడప, మేజర్‌న్యూస్:** జిల్లా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పరిధిలో ప్రకృతి వ్యవసాయం అమలు కాని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ట్రైయినీ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం సింధూర్ ఫంక్షన్ హాల్, రాయచోటి రోడ్డులో ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం మొదటి రోజు ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రార్థనతో ప్రారంభమైంది. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు ప్రకృతి వ్యవసాయం అంటే ఏమిటి, దాని ద్వారా రైతులకు కలిగే లాభాలు, రసాయన వ్యవసాయం వల్ల ఎదురయ్యే నష్టాలు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన మూల సూత్రాలపై విస్తృతంగా వివరించారు. అలాగే ఇందులో సిబ్బందిగా కొనసాగాలి అంటే ప్రతి ఒక్కరు తప్పక ప్రకృతి వ్యవసాయం చెయ్యాలి అన్ని మోడల్స్ ను పాటిస్తూ తమ పరిధిలో వున్న రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలి అని వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెరిగి, రైతులు స్థిరమైన సాగు విధానాలను అనుసరించేలా ప్రోత్సాహం లభిస్తుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్యూనికేషన్ థీమాటిక్ లీడ్ శ్రీ సురేష్ బాబు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతం, దేశానికే ఆదర్శనీయం

## కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్ల ప్రశంసలు

## జిల్లాలోని కడప, సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూళ్లలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ షెడ్ల పరిశీలన

**కడప, మేజర్‌న్యూస్:** : సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతంగా ఉంది. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆలోచన ప్రశంసనీయం, దేశానికే ఆదర్శనీయం అని.. కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ లు అభినదించారు. రాష్ట్రానికే ఆదర్శవంతంగా జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు గురువారం జిల్లాకు వచ్చిన కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ లు.. స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.లిలి సమావేశంలో వారు మాట్లాడుతూ.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతంగా ఉందని, జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారి ఆలోచన ప్రశంసనీయం, దేశానికే ఆదర్శనీయంగా స్మార్ట్ కిచన్ వ్యవస్థను నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేస్తూ.. చక్కటి టీమ్ వర్కుతో ముందుకు వెళుతున్న జిల్లా అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా.. ఎడిపి, స్మార్ట్ కిచెన్ల నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, స్మార్ట్ కిచేన్ల నిర్వహణను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కృష్ణా, బాపట్ల జిల్లా కలెక్టర్లకు క్షుణ్ణంగా వివరించారు. 2024లో కడప నగరపాలక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీట్ కు హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. శుచికరమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే ఆలోచనతో పాఠశాలకు తన వంతు ఆర్థిక సాయాన్ని అందించారని... అదే స్ఫూర్తితో జిల్లా కలెక్టర్. డా. శ్రీధర్ చెరుకూరి గారి నూతన ఆలోచనలతో జిల్లా వ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో ప్రస్తుతం సికే దిన్నె 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ల ద్వారా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 132 పాఠశాలలకు చెందిన 10,512 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగించడం జరుగుతోందన్నారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ స్మార్ట్ కిచెన్లు అందుబాటులోకి రానున్నాయనని వివరించారు. గతంలో సాధారణ వంట నిర్వాహకుల ద్వారా వంట వండడం,



ప్రస్తుతం స్మార్ట్ కిచన్ల ద్వారా వంట తయారీకి గల వ్యత్యాసాలను, విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అందుతున్న అశేష ఆదరణ వంటి వివరాలను తెలియజేశారు. అంతకు మునుపు గురువారం ఉదయం ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధిలో భాగంగా.. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పైలెట్ ప్రాజెక్టుగా అమలులోకి తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ తీరును కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటకు సంబంధించిన అన్ని ప్రక్రియలను, సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని, ఆర్‌ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. వంట నిర్వాహకులను ఆయన పలకరించగా.. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి, రుచితో కూడిన భోజనాన్ని నిర్ణీత సమయానికి తాము అందించగలుగుతున్నామని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సులభంగా.. వంటను పూర్తి చేయగలుగుతున్నామని వంట సిబ్బంది తెలపడంతో... జిల్లాలో స్మార్ట్ కిచన్ల ద్వారా సమర్థవంతంగా అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం తీరుపై ఆనందం వ్యక్తం చేశారు. స్మార్ట్ కిచెన్ పనితీరు అబ్బుతంగా ఉందని, రాష్ట్రానికే కాదు.. దేశానికే ఆదర్శంగా స్మార్ట్ కిచెన్ షెడ్లను రూపొంచించారని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని వారు అభినందించారు. వారి జిల్లాల్లో కూడా స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డఓ జాన్ ఇర్విన్, డీఈవో శంశుద్దిన్, డిఆర్డీఏ ఎపిడి ప్రసాద్, సంబందిత శాఖల అధికారులు, ఎస్ఎస్ఏ ఇంజినీరింగ్ అధికారులు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ శ్రీకాంత్, జ్యోతిక, అమర మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.